మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
నవతెలంగాణ 1
శుక్రవారం 14 జులై 2023





బ్రేక్‌లు ఫేయిల్.. కల్వర్టును ఢీకొట్టిన బస్సు

నవతెలంగాణ-వట్‌పల్లి: బ్రేకులు ఫేలవడంతో ఓ ప్రయివేటు స్కూలు బస్సు కల్వర్టును ఢీకొట్టింది. ప్రమాద సమయంలో బస్సులో డ్రైవర్‌తోపాటు ఇద్దరు విద్యార్థులు ఉండగా.. ఎవరికీ ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన మండలంలోని చేవెళ్ల, పోతుల బొగుడ మధ్య గురువారం ఉదయం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రంలో ఉన్న అక్షర పాఠశాలకు.. మేడికుంద, పోతుల బోగుడా, అల్లాదుర్గం మండలంలోని చేవెళ్ల, బహిరన్ దిబ్బ గ్రామాల విద్యార్థులు అదే పాఠశాలకు సంబంధించిన ఒకే బస్సులో వస్తుంటారు. అయితే గురువారం ఉదయం మేడికుంద గ్రామంలో ఇద్దరు విద్యార్థులను ఎక్కించుకుని.. తిరిగి అల్లాదుర్గం రోడ్డు వైపు బహిరన్ దిబ్బ గ్రామానికి వెళ్తుండగా బస్సుకు బ్రేకులు పనిచేయలేదు. గమనించిన బస్సు డ్రైవర్ వెంటనే చేవెళ్ల, పోతుల బొగుడ మధ్యలో ఉన్న కల్వర్టును ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులతో పాటు, డ్రైవర్‌కు ఎలాంటి ప్రమాదం జరగలేదు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా ప్రమాద సమయంలో నాలుగు గ్రామాలకు సబంధించిన విద్యార్థులు ఉండి ఉంటే.. పెద్ద ప్రమాదమే జరిగి ఉండేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందారు.

'గౌలిదొడ్డిలోని కేశవనగర్ ప్రభుత్వ స్కూల్‌లో ఉన్న అస్తవ్యస్త పరిస్థితుల్ని చూసి ఎంతో బాధపడ్డాను. కళ్లలోంచి నీళ్లొచ్చాయి. తాత కేసీఆర్, నాన్న కేటీఆర్ చెప్పిన మాటలతో ప్రేరణ పొంది కేశవనగర్ స్కూల్‌ను తీర్చిదిద్దాను' ఇవీ..! కల్వకుంట్ల హిమాన్షు చెప్పిన మాటలు.

బడి కెళ్లేదెట్లు!



- జలమయంలో హాస్టల్‌గడ్డ స్కూల్
- కాల్వ దాటేందుకు భయపడుతున్న పిల్లలు
- మౌలిక సదుపాయాల కల్పన ఉత్తదే
- 'మన ఊరు-మన బడి' పనుల జాడేది?
- గతేడాది సంగారెడ్డిలో 441
- మెదక్‌లో 313, సిద్దిపేటలో 343 స్కూల్స్ ఎంపిక
- 100 శాతం పనులు పూర్తయ్యినవి వంద స్కూళ్లలోపే





నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి పట్టణంలోని హాస్టల్‌గడ్డ, చింతలపల్లి, గంజిగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు అధ్వానంగా మారినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. హాస్టల్ గడ్డ స్కూల్స్‌లో తెలుగు, ఉర్దూ మీడియం ఉంది. ఐదో తరగతిలోపు పిల్లలు 30 మంది రోజూ వరదకాల్వ నీళ్లలోంచి దాటి బడికెళుతున్నారు. బడి చుట్టూ నీరు చేరి చెర్వును తలిపిస్తోంది. చెట్లుచెదారం నిండిపోయింది. ఆ వరద నీటిలో ఉన్న చేతిపంపు నీళ్లనే పిల్లలు తాగుతున్నారు. మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవు. ఆట స్థలం, ప్రహరీ లేదు. పాములు, పురుగు లొస్తున్నాయి. ముగ్గురు టీచర్లు కూడా ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడెక్కడి నుంచో పేద పిల్లలు సంక్షేమ హాస్టల్‌లో చేరారు. వారికి ఈ స్కూల్స్‌లో చదువు చెబుతున్నారు. ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి పిల్లలు వరద కాల్వను దాటెళ్లడం కష్టమైనప్పటికీ చదువుకోవాలని ఆసక్తి ఆ పిల్లల్ని నిత్యం నీటి ప్రవాహం దాటెళ్లేలా చేస్తోంది. తల్లిదండ్రులెవ్వరూ స్థానికంగా లేనందున అడిగే వాళ్లేలేరు. అడిగినా పట్టించుకునే నాథుడే కరువు. మూడు స్కూల్స్ అధ్వానంగా ఉన్నప్పటికీ 'మన ఊరు-మన బడి'లో తీర్చిదిద్దేందుకు విద్యా శాఖ అధికారులకు మనసురాలేదు. పక్కనే ఉన్న చింతపల్లి, గంజిగూడెం స్కూల్స్ అధ్వానంగా ఉన్నాయి. హాస్టల్‌గడ్డ స్కూల్ పిల్లల బాధను పట్టించుకొని వరద కాల్వకు కల్వర్టు కట్టి, మౌలిక సదుపాయాలు కల్పించాలి. హిమాన్షు తీర్చిదిద్దిన కేశవనగర్ సూలే కాదు రాష్ట్రంలో అనేక స్కూళ్ల పరిస్థితి అధ్వానంగానే ఉన్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉన్న వేలాది ప్రభుత్వ స్కూల్స్ మౌలిక సదుపాయాల్లేక అస్తవ్యస్తంగా ఉన్నాయి. వీటిని కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'మన ఊరు-మన బడి' కార్యక్రమం లక్ష్యం గొప్పదే అయినా ఆచరణ బాగాలేదు. సంగారెడ్డి జిల్లాలో 1230 ప్రభుత్వం స్కూళుండగా 441 స్కూళ్లను మన ఊరు-మన బడి కింద ఎంపిక చేసి రూ.217 కోట్లు కేటాయించారు. ఏడాది పూర్తయినా ఇప్పటికీ రూ.40 కోట్లే ఖర్చు చేశారు. రూ.30 లక్షలు ఖర్చయ్యే 87 పనులకు అనుమతులివ్వగా 17 చోట్ల మాత్రమే పనులు నడుస్తున్నాయి. ఉదాహరణకు పోతిరెడ్డిపల్లి జెడ్పీ స్కూల్‌లో రూ.73 లక్షల వ్యయంతో డైనింగ్ హాల్, తరగతిగదుల మరమ్మతులు, ప్రహరీ నిర్మాణం, మూత్రశాలలు, ఇతర పనులేవీ ఇంకా మొదలు కాలేదు. వేసవిలోనే పనుల్ని పూర్తి చేయాలని ఒప్పందమున్నా 25 శాతం స్కూల్స్‌లో కూడా వందశాతం పనులు కాలేదు. ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ, ఎస్ఎంఎస్ కమిటీలు, కాంట్రాక్టర్ల అలసత్వం, బిల్లుల చెల్లింపులో జాప్యంతో పనుల్లో ప్రగతిలేదు. 12 రకాల మౌలిక సదుపాయాలకు సంబంధించిన పనుల్లో ఒకటి పూర్తయితే మరోటి పెండింగ్‌లో ఉన్నాయి. ఆందోల్ మండలంలోని డాకూర్ జెడ్పీ స్కూల్‌లో రూ.67.50 లక్షల ఖర్చుతో చేపట్టిన నిర్మాణాలు పిల్లర్ల దశలోనే ఆగాయి. సంగారెడ్డి, కంది, సదాశివపేట, నారాయణఖేడ్, జహీరాబాద్, పటాన్‌చెరు ప్రాంతాల్లోని వందల స్కూల్స్‌లో తొలి దశ పనుల్నే పూర్తి కాలేదు. రెండో విడత స్కూల్స్ ఎంపిక జరిగి పనులు మొదలు పెట్టేదెప్పుడని విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. మెదక్ జిల్లాలో 705 ప్రభుత్వ స్కూల్స్‌కు గాను తొలి విడతలో రూ.131 కోట్ల వ్యయంతో 313 స్కూల్స్ ఎంపికయ్యాయి. వీటిల్లో 50 స్కూల్స్‌లో కూడా మంజూరైన అన్ని రకాల పనులు పూర్తవ్వలేదు. తరగతి గదులు పూర్తవ్వగానే ప్రారంభిస్తున్నారు. అదే స్కూల్‌లో రంగులు, ప్రహరీ, పర్నీటర్, డ్యుయల్ డెస్కులు, ఇంటరాక్షన్ ఫ్లాట్ పానెల్స్ టీవీలు పెట్టే పనులు పెండింగ్‌లో ఉంటున్నాయి. ఇదే పరిస్థితి సిద్దిపేట జిల్లాలో కూడా ఉంది. జిల్లాలో 1260 స్కూల్స్ ఉండగా 343 బడుల్ని ఎంపిక చేశారు. వంద స్కూల్స్‌లో పనులు పూర్తయ్యాయి. మిగతా చోట్ల పనులు వివిధ దశల్లో ఉన్నాయి. నిర్మాణ పనులైన ప్రహరీగోడలు, తరగతి గదులు, మరమ్మతులు, మూత్రశాలలు పనులకు బిల్లులు రావట్లేదని కాంట్రాక్టర్లు పట్టించుకోవడంలేదు. అధికార పార్టీకి అనుకూలమైన ఎస్ఎంఎస్ కమిటీలు చేస్తున్న పనులు కూడా కావట్లేదు.

భయం భయంతో కాల్వ దాటుతున్నం



మాది జోగిపేట. హాస్టల్‌లో సీటొస్తే చేరిన. నన్ను హాస్టల్ గడ్డ స్కూల్స్‌లో చేర్చారు. రోజు బడికి వరద కాల్వ నీటిలోంచి వెళ్లాలి. పుస్తకాల బ్యాగ్‌తో నీళ్లలోంచి పోతుంటే భయమేస్తుంది. బడి చుట్టూ నీళ్లే. చేతిపంపు చుట్టూ వరద నీరు చేరి ఉంది. ఆ పంపు నీళ్లనే తాగుతం. బడి చుట్టు చెట్లు చెదారం పెరిగాయి. పాములొస్తున్నయి. మూత్రశాలలు, మరుగుదొడ్లులేక ఇబ్బంది పడుతున్నం. మా బడిని బట్టించుకోండి.

– భరత్, నాలుగో తరగతి

కలెక్టర్ సారూ.. మా బడి సూడుండి



కలెక్టర్ సారూ... మా బడికి వచ్చి సూడుండ్రి. మేం నరకంలో ఉన్నట్టుంది. బడికెళ్లినట్లు లేదు. చెర్వులో ఆడుకోవడానికెళ్లినట్లుంది. చిన్న పిల్లలం. నీళ్లల్లో రోజు నడవడం వల్ల కాళ్లు చెడి పుండ్లు అవుతున్నయి. బడి చుట్టు నీళ్లే ఉండడంతో బురద బురదగా మారింది. ఆ బురదలోనే మేం నడుస్తున్నం. మంచినీళ్లులేక చేతిపంపు నీళ్లే తాగుతున్నం. కలెక్టరు ఇంటికి కూత దూరంలో ఉన్న మా బడి గింత అధ్వాన్నంగా ఉన్నా పట్టించుకోరా..? మాది జహీరాబాద్ ప్రాంతంలోని సికాపూర్ తండ. చదువు కోసం హాస్టల్‌కొస్తే గీ బడికి పంపుతున్నరు. మా గురించి ఎవ్వరూ పట్టించుకోవట్లేదు.

– నందు, ఐదో తరగతి

నత్తనడకన మన ఊరు-మన బడి



మన ఊరు-మన బడి కింద చేపట్టిన పనులు నత్తనడకన సాగుతున్నాయి. గతేడాది చేపట్టిన పనుల్ని వేసవి ముగిసేలోపే పూర్తి చేయాల్సి ఉంది. ఎక్కడ కూడా పూర్తవ్వలేదు. రెండో దశలో పనులు చేసేది ఎప్పుడు. ప్రభుత్వం కేటాయించిన నిధుల్ని వెంటనే విడుదల చేయాలి. బిల్లులు రావట్లేదని చెబుతున్నారు. జిల్లా స్థాయిలో సమీక్షలు తప్ప క్షేత్రస్థాయిలో పనుల్ని పర్యవేక్షించకపోవడం, అధికార పార్టీ నాయకులకు అనుకూలమైన వాళ్లకే పనులు అప్పజెప్పడం వల్ల పనుల్లో వేగం కనిపించడంలేదు. పనులు చేయని వారిపై చర్యలు తీసుకోవాలి. హాస్టల్‌గడ్డ స్కూల్ పిల్లలు వరద నీటి కాల్వ దాటి బడికి పోతున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన చిన్న చిన్న పిల్లలు రోజూ నీటి కాల్వను దాటాల్సి వస్తుంది. వెంటనే కలెక్టర్ జోక్యం చేసుకుని కల్వర్టు నిర్మించాలి. ఆ స్కూల్‌ను మన ఊరు-మన బడిలో ఎంపిక చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలి.

– రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

మనోధైర్యంతో ర్యాగింగ్‌ను ఎదుర్కోవాలి



జూనియర్ సివిల్ జడ్జి

నవ తెలంగాణ-దుబ్బాక

విద్యాలయాల్లో సీనియర్లు జూనియర్లపై ర్యాగింగ్ పేరిట చేసే వెకిలి చేష్టలను విద్యార్థులు మనోధైర్యంతో ఎదుర్కోవాలని దుబ్బాక జూనియర్ సివిల్ జడ్జి చందన చెప్పారు. ర్యాగింగ్ మూలంగా ఎంతో మంది విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమై ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ర్యాగింగ్ భూతాన్ని తరిమికొట్టాలన్నారు. ర్యాగింగ్ నిరోధక చట్టం 1996 ప్రకారం ర్యాగింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. గురువారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ర్యాగింగ్ ముప్పును ఎదుర్కోవడం' అన్న అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్యాతిథిగా దుబ్బాక జూనియర్ సివిల్ జడ్జి చందన హాజరయ్యారు. ఎక్కడైనా ర్యాగింగ్ జరిగినట్లు భావిస్తే 1800 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి చెప్పాలన్నారు. కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ తిరుపతి, అడ్వకేట్లు అశోక్, భాస్కర్ రెడ్డి, నాగరాజు, దుబ్బాక ఎస్ఐ బత్తుల మహేందర్, కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, లెక్చరర్లు శివకుమార్, తిరుపతిరెడ్డి, రవీందర్ రెడ్డి, ఎం.రాజు, శైలజ, వీరయ్య, రాజు, సంతోష, స్వప్న, రఘునందన్, శ్రీనాథ్, సాంబశివరావు, స్వామి, రవి, నరసయ్య పాల్గొన్నారు.


కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు కార్మిక సంఘాలు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి గోపాల స్వామి అన్నారు. గురువారం సిద్దిపేటలో ఏఐటియుసి, హెచ్ఎంఎస్, బిఆర్‌టియు, ఐఎన్‌టియుసి కార్మిక సంఘాల సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ జాతీయ సహజ వనరులను ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్ముతున్నారని అన్నారు. అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అందిస్తామని చెప్పి నేడు ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని మరింత చైతన్యం చేసి ఈ నెల 16న జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని కోరారు. కార్మిక సంఘాల నాయకులు లక్ష్మణ్, మల్లేశం, శ్రీనివాస్, రమేష్, రవికుమార్, నర్సింలు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగం పై అవగాహన



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని మహమ్మదాపూర్ నాగారం ఉమ్మాపూర్ గ్రామాలలో గురువారం రెవెన్యూ అధికారులు ఓటర్ తమ ఓటు హక్కును వినియోగించుకునే తీరుపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బత్తుల సునీత శ్రీనివాస్, పిట్టల సంపత్, హుస్నాబాద్ గిర్దవర్ సుహాసిని, జూనియర్ సహకులు కరిం తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌కు కతజ్ఞతలు తెలిపిన తన్వీర్



నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్ర పరిశ్రమల డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్‌గా తనను నియమించినందుకు రాష్ట్ర ఐటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌కు మహమ్మద్ తన్వీర్ కతజ్ఞతలు తెలిపారు. గురువారం సచివాలయంలో మంత్రిని మర్యాద పూర్వకంగా కలసి.. తనపై నమ్మకం ఉంచి పదవిని కేటాయించినందుకు ధన్యవాదాలు చెప్పారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ సంక్షేమానికి, తన పదవికి అన్ని విధాల న్యాయం చేస్తానన్నారు. మెదక్ శాసన సభ్యురాలు పద్మాదేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం హుస్నాబాద్ నియోజకవర్గ ఫీల్డ్ అసిస్టెంట్లు ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ ఫీల్డ్ అసిస్టెంట్ల అధ్యక్షుడు సదానందం, మహేందర్, కుమారస్వామి, ఐలయ్య, దేవేందర్,అన్నపూర్ణ, శైలజ, తిరుపతి నాయక్, పరందములు పాల్గొన్నారు.

నెల రోజుల్లో పనులు పూర్తి చేయాలి







ఐఓసీ భవనిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ కొండపాక

కొండపాకలో నిర్మిస్తున్న ఐఓసీ భవన నిర్మాణ పనులను నెలరోజుల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ఆదేశించారు. గురువారం కొండపాకలోని ఐఓసి భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. తొందరగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లకు తెలిపారు. ఎంపీడీవో రాంరెడ్డి, పి ఆర్ ఏ ఈ తిరుపతిరెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ సత్యం రైతుబంధు సమితి కన్వీనర్ దుర్గయ్య, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

నవతెలంగాణ జగదేవపూర్: జగదేవపూర్ మండల కేంద్రంలో నిర్మాణం కొనసాగుతున్న ఐఓసీ కార్యాలయాన్ని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ఆకస్మికంగా గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయ నిర్మాణంలో నాణ్యత పాటించాలన్నారు. నిర్మాణం ఆలస్యం కాకుండా చూడాలని తెలిపారు. కార్యాలయ ప్రాంగణం సందర్శకులకు అనుకూలంగా ఉండే విధంగా ఉండాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. వచ్చే సెప్టెంబర్ వరకు నిర్మాణం పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి బాలేశం గౌడ్, తహశీల్దార్ రగువీరా రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాస్ వర్మ, విద్యుత్ ఏ .ఈ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్: మర్కుక్‌లో నిర్మిస్తున్న మండల సమీకృత భవనాల సముదాయాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. మర్కుక్‌లో రూ.8.65 కోట్లతో చేపడుతున్న మండల సమీకృత కార్యాలయ సముదాయాల నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో గురువారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మ్యాప్‌ను చూపిస్తూ నిర్మాణ దశలను ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస్, డిఈ ప్రభాకర్, ఏ ఈ పాషా తదితరులున్నారు.

అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలి: సీపీ



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలని సీపీ ఎన్ శ్వేత అన్నారు. గురువారం ఆమె గజ్వేల్ డివిజన్, సిద్దిపేట వన్ టౌన్, టూ టౌన్, 3 టౌన్ పోలీస్ అధికారులతో సీపీ ఆఫీస్‌లో పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాన్ బేలబుల్ వారెంట్ లను ఎగ్జిక్యూట్ చేయాలన్నారు. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ కేసులలో 60 రోజులలో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. మిస్సింగ్ కేసులను అన్ని కోణాల్లో ఇన్వెస్టిగేషన్ చేసి ట్రేస్ అవుట్ చేయాలని సూచించారు. సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ మహేందర్, ఏసిపి లు దేవారెడ్డి, రమేష్, ఫణీందర్, చంద్రశేఖర్, రవీందర్ రాజు, సిఐ లు బిక్షపతి, రవికుమార్, భాను ప్రకాష్, వీరప్రసాద్, రాజశేఖర్ రెడ్డి, గురుస్వామి, రఘుపతి రెడ్డి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

రైతులంటే కాంగ్రెస్‌కు ఎందుకంత చిన్నచూపు



- రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రైతన్న అంటే ఎందుకంత చిన్నచూపు చూస్తుందని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ రైతులను అవమానించిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యవహార శైలికి నిరసనగా, హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను ఉరి తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయానికి 3 గంటల కరెంటు సరిపోతుందని ఉచిత కరెంటుపై కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతుల ఆర్థిక పురోభివృద్ధి నచ్చని రేవంత్ రెడ్డికి ఎంత కండ్ల మంట ఉందో అర్థమవుతుందన్నారు. సీఎం కేసీఆర్ రైతులకు కొండంత అండగా నిలిచి అన్ని విధాలుగా ఆదుకుంటుంటే, కాంగ్రెస్ పార్టీ మాత్రం రైతుల పొట్టగొట్టేందుకు చూస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ లేక రైతులు అరిగోస పడ్డారని, స్వరాష్ట్రంలో పుష్కలంగా సాగునీరు, నాణ్యమైన నిరంతర కరెంట్ సరఫరాతో ఆర్థికంగా ఎదుగుతున్న రైతులను మళ్ళీ చీకట్లోకి నెట్టేసే కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలను ప్రజలు తిప్పికొడతారని హెచ్చరించారు. జిల్లా పరిషత్ వైస్ చర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజని తిరుపతిరెడ్డి, అక్కన్నపేట ఎంపీపీ మాలోతు లక్ష్మీ బిలునాయక్, పట్టణ అధ్యక్షుడు అన్వర్, హుస్నాబాద్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామిరెడ్డి, అక్కన్నపేట మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజు పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ సాగులో వేగం పెంచి లక్ష్యానికి కృషి చేయాలి



నవతెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్: ఆయిల్ ఫాం సాగులో వేగం పెంచి ఇచ్చిన లక్ష్యాన్ని చేరేలా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యాన వన, ఆయిల్ ఫ్రెడ్ కార్పొరేషన్, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు అందరితో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. క్లస్టర్లవారీగా ఏఓ, ఏడీఏ, ఏఈఓ, ఆయిల్ ఫ్రెడ్ ఇతర అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ఇప్పటివరకు సూమారు 2059 ఎకరాలలో 600 ఎకరాలపైన మొక్కలు పెట్టడం పూర్తి చేశారని జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి సునితా తెలిపారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆదేశాల మేరకు అత్యంత లాభదాయకమైన పంట ఆయిల్ ఫాం సాగు జిల్లాలో వేగం పెంచాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైందని, రైతులు పంటలు వేసేలోపు వారితో మాట్లాడి ఆయిల్ ఫాం సాగు చేసేలా ప్రోత్సహించాలన్నారు. ఈ నెలలోనే సగం టార్గెట్ పూర్తి చేయాలన్నారు. ఏఈఓలు రైతుల ఇంటికి వెళ్లి ఆయిల్‌ఫాం వల్ల కలిగే లాభాలు చెప్పాలన్నారు. గ్రామాల్లో ఆయిల్ ఫాం సాగు గురించి పెద్ద ఎత్తున ప్రచారం చేయాలన్నారు. ఆయిల్‌ఫాం సాగులో దశలు రైతులను ఎంపిక చేయడం, డీడీ కలెక్షన్లు, మార్కింగ్, డ్రిప్ ఫిట్టింగ్, మొక్కలు పెట్టడం ప్రక్రియను వెంటవెంటనే పూర్తి చేయాలన్నారు. డీడీ కట్టించడమే కాకుండా ప్లాంటేషన్ జరగాలన్నారు. రోజువారీగా ఫీల్డులో జరిగిన విషయాలను తెలుసుకోవాలని డీఏఓను ఆదేశించారు. ఏఓలు మీ మండలాలోని పనిలో వెనకబడిన క్లస్టర్లను రోజువారీ పర్యవేక్షించాలన్నారు. వాతావరణంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆకాల వడగండ్ల వర్షాల వల్ల వరి పంట నష్టం గురించి వివరించాలన్నారు. పెద్ద భూస్వాములనే కాకుండా చిన్న, సన్న కారు రైతులను కూడా ఆయిల్ ఫాం వైపు మళ్లించాలన్నారు. ఆయిల్ ఫాం సాగులో అంతరపంటగా జనుపు, జీలుగ పంటలు వేయడం ద్వారా ఆయిల్ ఫాం మొక్కకి కర్బన శాతం, నత్రజని అధికంగా అందుతుందన్నారు. కలుపు బెడద ఉండదన్నారు. నేలలో చవుడు కూడా తగ్గుతుందన్నారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ, ఆయిల్ ఫ్రెడ్ కార్పొరేషన్ అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, ఆయిల్ ఫ్రెడ్ కార్పొరేషన్ మెనెజర్ సురేందర్ రెడ్డి, కార్పొరేషన్ ఇంచార్జి సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి









- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

నవతెలంగాణ-సదాశివపేట

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సదాశివపేట ఎంపీడీవో కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులకు గురువారం సంఘీభావం ప్రకటించి జయరాజు మాట్లాడారు. పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. కార్మికులకు సీపీఐ(ఎం) అండగా నిలుస్తుందన్నారు. గత 8 రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా జీఓనెం 60 ప్రకారం రూ.19,500 కనీస వేతనం చెల్లించాలన్నారు. జీఓ నెంబర్ 51 ప్రకారం మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి పాత కేటగిరి విధానాన్ని అమలు చేయాలన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుడికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి దశరథ్, కేవీపీఎస్ మండల కార్యదర్శి ఎన్ మహేష్, మండల అధ్యక్ష కార్యదర్శులు బుచ్చయ్య, శేఖర్, నాయకులు నాగేష్, రామ్, చందర్, నర్సింలు, రాములు, గోపాల్ పాల్గొన్నారు.

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్ : గ్రామపంచాయతీ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె ఎనిమిదో రోజుకు చేరుకుంది. గురువారం కార్మికులు కళ్ళకు గంతలు కట్టుకొని వినుత నిరసన చేపట్టారు. గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు దుర్గయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె విరమిచేది లేదన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ గ్రామపంచాయతీ కార్మికులు శ్రీనివాస్ ,మామిడి సంపత్, తాడూరి లక్ష్మి, వెంకటేశం,కాసర్ల సదానందం, నాగరాజు, కార్తీక్ నరసవ్వ, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు: గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, వారికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని జేఏసీ జిల్లా నాయకురాలు దేవులపల్లి బాల్ నర్సవ్వ చేశారు. గురువారం నంగునూరు ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె ఎనిమిదో రోజుకు చేరుకుంది. సమస్యలు పరిష్కరించడం లేదని నిరసిస్తూ కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా 9 సంవత్సరాలుగా కాలయాపన చేస్తూ వస్తుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా సమ్మె చేస్తున్న కార్మికులను బెదిరించడం సరికాదన్నారు. చేతనైతే సమస్యలు పరిష్కరించాలన్నారు. కుట్ర పూరిత వైఖరిని మార్చుకోవాలని హెచ్చరించారు. ఉత్తమ అవార్డులను సాధించి పెడుతుంటే వారి శ్రమను గుర్తించకుండా వదిలేసిందని ఆరోపించారు. జీవో నెంబర్ 51 రద్దు చేసి మల్టీపర్పస్ విధానాన్ని ఎత్తివేయాలని పేర్కొన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఉద్యోగాల భద్రత కల్పించి పర్మినెంట్ చేయాలన్నారు. కార్మికులు చనిపోతే రూ.10 లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తే రాబోయే కాలంలో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ జిల్లా నాయకులు దేవులపల్లి రాజమౌళి, మండల అధ్యక్షుడు దేవులపల్లి మల్లయ్య, మండల కార్యదర్శి చిట్యాల కనకయ్య, మండల ఉపాధ్యక్షుడు నర్సింలు, మండల సహాయ కార్యదర్శి కలవ్వ, బాలయ్య, వెంకన్న, పిల్లి రవి, మండలంలోని జీపీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ కొండపాక : జిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని విశ్వనాధ్ పల్లి రవీంద్ర నగర్ గ్రామపంచాయతీ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు గురువారం పంచాయతీ కార్మికులు అర్థనగ్న ప్రదర్శన నిర్వహించారు.

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అర్హులైన వారికి సహాయ కార్యదర్శులుగా ప్రమోషన్లు కల్పించాలని, ప్రమాద బీమా రూ.10 లక్షలు అమలు చేయాలని, సాధారణ మరణానికి రూ.3 లక్షలు ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు చెల్లించి, ప్రభుత్వ అధికారుల వేధింపులు అరికట్టాలని, కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో కొమ్ము ఆంజనేయులు, ర్యాగల లక్ష్మణ్,జాలిగామ ప్రభాకర్, ఆరుట్ల నర్సింలు, తలపాక లక్ష్మి నీరటి కలవ్వ,దున్న మల్లవ్వ,మర్కుక్ పోశయ్య, పొట్టోల్ల నరహరి, భోగి సాయికుమార్,కోడిపెల్లి చంద్రయ్య, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ నాయకుడి కుమారుడి పుట్టినరోజు వేడుకల్లో ప్రముఖులు

నవతెలంగాణ-జోగిపేట



అందోల్ నియోజకవర్గం గడిపెద్దాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు కృష్ణగౌడ్ తనయుడు కనిష్క్ గౌడ్ మొదటి పుట్టినరోజు వేడుకలకు గురువారం ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ మఠం బిక్షపతి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ఆశీర్వదించారు. జోగిపేటలోని లక్ష్మీ నరసింహ గార్డెన్ లో జరిగిన పుట్టినరోజు వేడుకల్లో వారు కేక్ కట్ చేసి కుటుంబ సభ్యు లను ఆశీర్వదించారు. తన కుమారుడి పుట్టినరోజుకు వచ్చి ఆశీర్వదించిన ముఖ్య అతిథులకు కృష్ణ గౌడ్ ధన్యవాదాలు తెలియజేశారు.

సంగారెడ్డి 2
నవతెలంగాణ
శుక్రవారం 14 జులై 2023

ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమానికి విశిష్ట స్పందన

నవతెలంగాణ-జహీరాబాద్



ఎమ్మెల్యే మాణిక్యరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తున్నది. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ యువకులు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారు. 18 నుంచి 35 ఏండ్లు ఉండి డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి.. రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌ను ఈ కార్యక్రమం ద్వారా అందిస్తున్నారన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ ఉచిత లైసెన్సు కార్యక్రమంలో అప్లికేషన్ అందజేసిన ప్రతీ ఒక్కరికి ఉచితంగా లైసెన్స్ అందజేస్తామన్నారు. స్వయంగా ఎమ్మెల్యే దరఖాస్తులను స్వీకరించి యువతను ఉత్సాహపరిచారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీబీఏ(సెక్టోరల్ స్కిల్స్) కోర్స్

నవతెలంగాణ-పటాన్‌చెరు

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023 -24 విద్యా సంవత్సరానికిగాను కమిషనర్ కళాశాల విద్యాశాఖ వారు కళాశాలలో నూతనంగా సెక్టోరల్ స్కిల్స్ కోర్సుగా బీబీఏ కోర్సును 60 సీట్లుతో మంజూరు చేసినట్టు ఓ ప్రకటనలలో తెలిపారు. ఈ బీబీఎ కోర్సు రెగ్యులర్ కోర్సు కంటే భిన్నమైనదన్నారు. ఈ కోర్సులో తరగతి గది టీచింగ్‌తో పాటు ఇండస్ట్రీలో అప్రెంటిస్ షిప్ ఉంటుందన్నారు. డిగ్రీతో పాటు ఉపాధి పొందే అవకాశం ఉంటుందని విద్యార్థులు సెక్టోరల్ స్కిల్స్ కోర్సుగా వున్నా బిబిఏ కోర్సులో చేరాలని అనుకునే విద్యార్థులు ఆన్‌లైన్‌లో దోస్త్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని అడ్మిషన్ పొందాలన్నారు. డిగ్రీలో బిబిఏ కోర్సుకు అడ్మిషన్ పొందడానికి మూడో విడతలో ఆన్ లైన్‌లో దోస్త్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే విద్యార్థులు ఈనెల 14 లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. విద్యార్థులు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎంపిక చేసుకోవాలన్నారు. ఈ సదవకాశాన్ని పటాన్‌చెరు పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గీతంలో జాతీయ పరిశోధనా సింపోజియం

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఆర్కిటెక్చర్‌లో పరిశోధనను పెంపొందించడానికి ఈనెల 20-21 తేదీలలో 'విద్యార్థుల కోసం నేషనల్ రీసెర్చ్ సింపోజియం'ను గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్, హైదరాబాద్ నిర్వహించనుంది. ఈ విషయాన్ని సదస్సు నిర్వాహకురాలు ప్రొఫెసర్ కుర్రి స్రవంతి గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. కళ, వాస్తు శిల్పం ద్వారా నగరాల గుర్తింపు నిర్మాణ సంస్కృతి, వారసత్వ నిర్వహణబీ పర్యావరణ సామర్థ్యం, స్థిరమైన భవిష్యత్తుబీ సమకాలీన నిర్మాణ పద్ధతులు, వాస్తుశిల్పంలో వైవిధ్యం వంటి ఇతివృత్తాలతో ఈ సింపోజియం నిర్వహించనున్నట్టు వివరించారు. బీఆర్క్, ఎంఆర్క్, పీహెచ్ డీ చేస్తున్న విద్యార్థులు ఈ సింపోజియంలో పాల్గొనడానికి అర్హులని, ఇందులో పత్ర సమర్పణ చేసేవారికి ఉచిత వసతితో పాటు 3-ఏ/సీ రైలు టిక్కెట్లు ఇస్తామన్నారు. ఇతరత్రా వివరాల కోసం spaul@gitam.eduకు ఈ-మెయిల్ చేయాలని సూచించారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-న్యాల్కల్, జిన్నారం, కొండాపూర్

2023 జూన్ 18వ తేదీ వరకు కొత్తగా పట్టా పాసు బుక్కులు వచ్చిన రైతులు వెంటనే రైతుబీమాకు దరఖాస్తు చేసుకో వాలని జహీరాబాద్ వ్యవసాయ శాఖ ఏడీఏ బిక్షపతి, జిన్నారం ఆత్మ కమిటీ డైరెక్టర్ దుబ్బాక మహేష్, కొండాపూర్ మండల వ్యవసాయాధికారి పి.గణేష్ సూచించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లో వారు మాట్లాడుతూ.. దరఖా స్తుదారుల వయస్సు 18 నుంచి 59 ఏండ్లలోపు ఉండాలన్నారు. దరఖాస్తు ఫారం, పట్టా పాస్‌బుక్, రైతు ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డుల జిరాక్సులు స్వయంగా రైతులు మాత్రమే తీసుకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇప్పటికే రైతు బీమా చేయించుకున్న రైతులు ఆధార్‌కార్డ్‌లో మరియు నామిని వివరాల్లో ఏదైనా మార్పులు ఉంటే.. ఏఈఓలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 31 చివరీ తేదీ అన్నారు. న్యాల్కల్‌లో న్యామతబాద్ ఏఈఓ సాయిలు, రైతు కో-ఆర్డినేటర్ పాండు పటేల్, రైతులు పాల్గొన్నారు.



కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఐ విజన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి వైద్య నిపుణులు బి. మహేందర్, బి.షాద్రక్ ఆధ్వర్యంలో 250 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 30 మందికి కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారికి వైద్య సేవలను అందిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు కంటి సమస్యలు నిర్లక్ష్యం చేయకూడదని, అందుబాటులో ఉన్న కంటి వైద్య నిపుణులను కలిసి చికిత్స చేయించుకోవాలన్నారు. అంధత్వ నివారణ కోసం తాము కృషి చేస్తున్నట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రణీతరెడ్డి, సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



చింతపల్లి పాఠశాల సమీపంలో కల్వర్టు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని చింతలపల్లి సమీపంలో గల ప్రాథమిక పాఠశాల (తెలుగు ఉర్దూ మీడియం) వెళ్లే రోడ్డుపై నీరు పారుతున్నదని.. కాబట్టి విద్యార్థులకు ఇబ్బందుల్లేకుండా కల్వర్టు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పాఠశాలను సందర్శించి రమేష్ మాట్లాడారు. పాఠశాలలో 55 మంది విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు. అయితే పాఠశాల కు రోడ్డు సౌకర్యం, కల్వర్టు లేక ఫిల్టర్ బెడ్ తర్వాత వేస్ట్ వాటర్ వదలడంతో నీళ్లు మొత్తం స్కూల్ వరకు పారుతున్నాయన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కల్వర్టును ఏర్పాటు చేయాలన్నారు. స్కూల్ అడవిలో ఉండడంతో చుట్టూ ప్రహరీ గోడ లేక విష పురుగులు వస్తున్నాయని దీంతో విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. ప్రహరీ లేక ప్రైవేటు వ్యక్తులు కూడా స్కూలు స్థలాన్ని కబ్జెక్ట్ చేసే అవకాశం ఉన్నదని.. కాబట్టి స్కూలుకు కూడా ప్రహరీ నిర్మించాలన్నారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు



ఎన్‌హెచ్ఎఫ్ నూతన కమిటీ సభ్యుల నియామకం

నవతెలంగాణ-జహీరాబాద్

నేషనల్ హాకర్స్ ఫెడరేషన్(ఎన్‌హెచ్ఎఫ్) జహీరాబాద్ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. జహీరాబాద్ పట్టణంలో గల అతిథి గృహంలో ఆల్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ మీర్ ఇనాయత్ అలీ బాక్రి, ముహమ్మద్ ఇక్బాల్ అహ్మద్‌ల ఆధ్వర్యంలో పురపాలక సంఘం, జహీరాబాద్ యొక్క నేషనల్ హాకర్ ఫెడరేషన్ నూతన కమిటీ సభ్యుల నియామకం జరిగింది. ప్రెసిడెంట్‌గా ముహమ్మద్ మక్సూద్ అహ్మద్, వైస్ ప్రెసిడెంట్‌గా ముహమ్మద్ ఈసా, జనరల్ సెక్రటరీగా ముహమ్మద్ ముజీబుర్ రెహమాన్, జాయింట్ సెక్రటరీగా ముహమ్మద్ ముజఫర్, వైస్ ప్రెసిడెంట్‌గా ట్రెజరర్ ముహమ్మద్ రఫీక్ రౌహానీ, సెక్రటరీగా అబ్దుల్ రహీమ్, యూత్ ప్రెసిడెంట్‌గా ముహమ్మద్ హఫీజ్, ముహమ్మద్ మోయిజ్, ముహమ్మద్ ముజీబుర్ రహమాన్, ముహమ్మద్ జుబేర్, ముహమ్మద్ ఇమా మ్, ముహమ్మద్ మక్సూద్, ముహమ్మద్ ఆరిఫ్‌లు ఎన్నికయ్యారు.

వన సంరక్షణే.. మన సంరక్షణ

- జిల్లా ఎస్పీ ఎం.రమణ కుమార్

నవతెలంగాణ-సంగారెడ్డి

వన సంరక్షణే.. మన సంరక్షణ అని.. 'మొక్కలు నాటుదాం - పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం' అని జిల్లా ఎస్పీ ఎం.రమణ కుమార్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయం సంగారెడ్డిలో గురువారం నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో ఎస్పీ రమణ కుమార్, టి.ఉష విశ్వనాథ్ ఎస్పీ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మానవ జాతి మనుగడకు మొక్కలే జీవనాధారం అని, అలాంటి మొక్కలను నాటి, భవిష్యత్ తరాలవారికి స్వచ్ఛమైన గాలిని అందించాలన్నారు. అందుకోసం మనవంతు బాధ్యతగా ప్రతీ ఒక్కరు కనీసం ఒక్క మొక్కను నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎక్కడైతే పచ్చదనం ఉంటుందో అక్కడ ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని, ఫలితంగా అక్కడ ఉండే వారి యొక్క ఆలోచన విధానం కూడా మారు తుందన్నారు. భూమి మీద పశుపక్షాదుల నివాసం చెట్లే నని, మానవుని నిత్య జీవితంలో చెట్ల పాత్ర ఎంతో ఉందన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా 286 మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డీఎ స్పీ రవీంద్రారెడ్డి, డీసీఆర్‌బి డిఎస్పీ బాలాజీ, ఎఆర్ డీఎస్పీ జనార్ధన్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ మహేష్ గౌడ్, ఆర్ఐలు సంగారెడ్డి సబ్ డివిజన్ సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. ఆషాడ మాసం బోనాలను పురస్కరించుకొని పటాన్‌చెరు పట్టణంలో నిర్వహించిన బోనాల పండుగ సందర్భంగా వివిధ దేవాలయాలు ముస్తాబ్ అయ్యాయి. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పట్టణంలోని పలు అమ్మవారి ఆలయాలను దర్శించుకుని.. ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. జీఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫలహారం ఊరేగింపును ఎమ్మెల్యే దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని మతాల పండుగలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో బోనాల పండుగను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుంటున్నారన్నారు. అమ్మవారి కృపతో రాబోయే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె విరమించబోం









నవతెలంగాణ-జిన్నారం, పుల్కల్, కంది, సదాశివపేట

ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించే వరకు నిరవధిక సమ్మెను విరమించబోమని పంచాయతీ కార్మికులు స్పష్టం చేశారు. గురువారం 8వ రోజు సమ్మె కొనసాగింది.

జిన్నారం, పుల్కల్, కంది మండలాల్లో కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మెకు సీఐటీయూ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.సాయిలు మద్దతు తెలిపి సమ్మెలో పాల్గొన్నారు. అలాగే సదాశివపేటలో సమ్మెలో భాగంగా చేపట్టిన వంటావార్పులో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా నిరసన కేంద్రాల వద్ద వారు మాట్లాడుతూ.. రాత్రి, పగలు అని తేడా లేకుండా చాలీచాలని వేతనాలతో గ్రామాల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు రూ.26,000 కనీస వేతనం ఇవ్వాలన్నారు. ప్రతీ కార్మికుడికి గుర్తింపు కార్డులు, ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత వంటి సౌకర్యాలు కల్పించాల న్నారు. కార్మికులకు సీఐటీయూ అండగా ఉంటుందని.. సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మెను విరమించబో మన్నారు. పుల్కల్‌లో ఏఐటీయూసీ జిల్లా నాయ కులు శివశంకర్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎండి.రజాక్ సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ నిరసనల్లో జిన్నారంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, యూనియన్ జిల్లా కార్యదర్శి దశరథ్ నాయకులు, నర్సింలు, సుదర్శన్ గ్రామపంచాయతీ సిబ్బంది కార్మికులు మహేష్, గిరి, జీతయ్య పుల్కల్‌లో సీఐటీయూ మండల నాయకులు కృష్ణ, సుధాకర్, కందిలో యూనియన్ జిల్లా కార్యదర్శి దశరథ్నా, యకులు మల్లేశం, సుదర్శన్, గ్రామపంచాయతీ సిబ్బంది కార్మికులు సతీష్, నాగరాజు, కుమార్, లక్ష్మి, దుర్గయ్య గోవర్ధన్, హనుమంతు, నాగరాజు, సదాశివపేటలో యూనియన్ నాయకులు శేఖర్, బుచ్చయ్య, రామచందర్, నగేష్, మాణిక్యం, రాధాకృష్ణ, రాజయ్య రాజేందర్, రాములు, సంజీవ్, భాస్కర్, గౌస్, ముస్తఫా, రాజు తదితరులు పాల్గొన్నారు.

మహంకాళి బోనాల ఉత్సవాల్లో ప్రవీణ్‌రెడ్డి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

పటాన్‌చెరు పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మహంకాళి బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బొల్లారం మున్సిపల్ బీఆర్ఎస్ యువత నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి ఈ మహంకాళి బోనాల జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తున్నదన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రవీణ్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు విజయ్ (పటాన్చెరు మార్కెట్ కమిటీ చైర్మన్), సందీప్, మున్సిపల్ బీఆర్ఎస్ యువత నాయకులు రవితేజ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఢిల్లీ పబ్లిక్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

నవతెలంగాణ-జోగిపేట, జహీరాబాద్



రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ తల పెట్టగా.. ఖమ్మం జిల్లాలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం బంద్ చేయకుండా, విద్యార్థి సంఘాల నాయకులు పై దాడికి దిగడం హేయమైన చర్య అని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్, జహీరాబాద్ డివిజన్ కార్యదర్శి రాజేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బంద్ చేయడానికి వెళ్ళిన వారిపై అక్కడ ఉన్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజ మాన్యంతో పాటు ఇతర ప్రవేట్ వ్యక్తులతో దాడి చేయించిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జోగిపేటలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు రేణుకుమార్, శ్రీనివాస్, జహీరాబాద్‌లో జిల్లా నాయకులు చంద్రవర్ధన్,హరికృష్ణ, అతిక్, విష్ణు తదితరులున్నారు.

'పాత పెన్షన్' సాధనకు ఐక్యంగా పోరాడాలి



నవతెలంగాణ-మునిపల్లి

పాత పెన్షన్ సాధనకై ఉద్యోగులంతా ఐక్యంగా పోరాడాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూషన్ పెన్షన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాంచందర్ పిలుపునిచ్చారు. పాత పెన్షన్ సాధన సంగ్రామ యాత్రలో భాగంగా మునిపల్లి మండల వనరుల కేంద్రం వద్ద పాత పెన్షన్ సాధన సంగ్రామ యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయులంతా యాత్రకు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు మల్లేశం అంజయ్య విజయ భాస్కర్ గోపాల్, ఫారూఖ్ అలి మండల, టీపీటీఎఫ్ నాయకులు ఖంరొద్దీన్, నీలి లక్ష్మణ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గొల్ల కురుమల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-న్యాల్‌కల్



గొర్రె పిల్లల పంపిణీతో రాష్ట్రంలోని గొల్ల కురుమల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. మండలంలోని మల్గి గ్రామంలో గురువారం జరిగిన రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని.. 12 మంది లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని పథకాలు కేవలం తెలంగాణలోనే ఉన్నాయన్నారు. సబ్బండ వర్గాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను తీసుకువస్తున్నారన్నారు. కాగా వ్యవసాయానికి మూడు గంటల కరెంటు సరిపోతుందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రవీందర్, మల్గి సర్పంచ్ మారుతి యాదవ్, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రవి కుమార్, ఎంపీటీసీ శ్రీపతి, వెటర్నరీ డాక్టర్ అజింక్య, సర్పంచులు నాయకులు భూమారెడ్డి, రవి, మిథున్ రాజ్, ఇజ్రాయిల్ బాబి, వినోద్, ఇమ్రాన్, ఉమేష్ పాటిల్, కురుమ సంఘం కార్యకర్తలు ఉన్నారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి



నవతెలంగాణ-జోగిపేట

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను తరిమి కొట్టాలని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ప్రజలకు పిలుపునిచ్చారు. 24 గంటల ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ.. గురువారం జోగిపేటలోని అంబేద్కర్ చౌరస్తాలో నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ నాయకులు, రైతులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేకి అన్నారు. అధికార దాహంతో కాంగ్రెస్ నాయకులు అనాలోచిత ప్రకటనలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజలకు సేవ చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదన్నారు. రైతులకు సీఎం కేసీఆర్ నాణ్యమైన కరెంటు అందిస్తున్నారు. అలాగే ధరణి వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని రేవంత్ రెడ్డి అనడం హాస్యాస్పదం అన్నారు. ధరణితో రైతులకు ఎంతో మేలు జరుగుతున్నదన్నారు. ధరణితో భూముల సమస్యలు తీరాయని రైతులు అంటున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ బంపర్ మెజారిటీతో గెలవబోతోందని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు అన్నా సాగర్ సబ్‌స్టేషన్ వద్ద రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో అందోల్ ఎంపీపీ జోగు బాలయ్య, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్, నర్సింలు, వీరారెడ్డి, జగన్‌రెడ్డి, లింగాగౌడ్, అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, పట్టణ అధ్యక్షులు సార శ్రీధర్, మాజీ అధ్యక్షులు చాపల వెంకటేశం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బీర్ల శంకర్, మహేష్ యాదవ్, రాజు, మొగులయ్య గోపాల్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం








నవతెలంగాణ-సంగారెడ్డి

రైతులపై రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, టీఎస్‌టీసీ చైర్మెన్ చింతా ప్రభాకర్ అధ్వర్యంలో గురువారం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ప్లకార్డులతో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. నాడు చంద్రబాబు హయాంలో కరెంటు విషయంలో రైతులపై కాల్పులు జరిపారని.. ఇప్పుడు ఆయన వారసుడి లాగా రేవంత్‌రెడ్డి రైతులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గేలు తక్షణమే రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మి రవి, సీడీసీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బీరయ్య యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభు గౌడ్, గ్రంథాలయ చైర్మన్ నరహరి రెడ్డి, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు, నర్సింలు, విజేందర్ రెడ్డి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పుల్కల్ : 24 గంటల ఉచిత విద్యుత్‌పై ఇటీవలే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ.. బీఆర్ఎస్ నాయకులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను పలు విధుల గుండా తింపుతూ మండల కేంద్రంలో ఉన్న సబ్ స్టేషన్ ఎదుట దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ అందిస్తే చూసి ఓర్వలేక.. మతిస్థిమితం కోల్పోయి రేవంత్‌రెడ్డి ఇష్టారీతిని మాట్లాడు తున్నారన్నారు. కాంగ్రెస్ హయాంలో రాత్రి పూట కరెంటు పెట్టడానికి వెళ్లి విష పురుగుల కాటుకు ఎంతో రైతులు బలయ్యారన్నారు. రైతులకు అలాంటి ఇబ్బందుల్లేకుండా సీఎం కేసీఆర్ 24 గంటల కరెంటు ఇస్తుంటే.. రేవంత్‌రెడ్డి ఇలా మాట్లాడడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మాచర్ల విజయకుమార్, పుల్కల్ ఎంపీటీసీ శ్రీనివాస్ చారి, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షులు నరసింహారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ మహేష్ బాబు, పార్టీ మండల మైనార్టీ యూత్ అధ్యక్షులు మొహమ్మద్ అబిక్, పుల్కల్ గ్రామాధ్యక్షుడు లోకేష్, నాయకులు దుర్గయ్య, ఇస్మాయిల్, బాలు, ఏసు, లక్ష్మణ్ చారి, రాజారాం, రాజు తదితరులు పాల్గొన్నారు.

వట్‌పల్లి : ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాలతో మండలంలోని మేడికుంద, పాల్వట్ల గ్రామాల సబ్‌స్టేషన్‌ల వద్ద గురువారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ శ్రేణులు దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు బసవంరాజ్, నర్సింలు మాట్లాడుతూ.. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ రైతులను నట్టేట ముంచిందన్నారు. కానీ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చాక రైతులు సంతోషంగా వ్యవసాయం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వరం చైర్మెన్ వీరారెడ్డి, బీఆర్ఎస్ గ్రామాలధ్యక్షులు, కార్యకర్తలు తదిదరులు పాల్గొన్నారు.



కైలాష్ సత్యార్థి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

సోషల్ మొబిలైజర్ సత్యనారాయణ



నవతెలంగాణ- కొల్చారం

కైలాష్ సత్యార్థి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని కార్వెడ్ స్వచంద సంస్థ సోషల్ మొబిలైజర్ సత్యనారాయణ అన్నారు. గురువారం కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో కైలాష్ సత్యార్థి ఫౌండేషన్ వారి సహకారంతో కార్వెడ్ స్వచంద సంస్థ ఆధ్వర్యంలో రంగంపేట గ్రామంలో సోషల్ మొబిలైజర్ సత్యనారాయణ బాలల హక్కులపై, బాల్య వివాహాలపై 6 నుంచి 10 వ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో ఎప్పుడు కూడా బాల్య వివాహాలు జరిగే ముందు 1098 హెల్ప్ లైన్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం విద్యార్థుల చేత ఉపాధ్యాయుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సయ్యద్ కాజ అలి, ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, ప్రమీల, భాగ్యలక్ష్మి, రాజేశ్వరీ, అరుణ, శ్రీనివాస్, శ్రీలత, నరేష్, చారీ, కవిత, సూహాసిని, వసంత రాణి, శ్రీనివాస్, ఏసుకుమారి, ఉమ మహేశ్వరి, విజయమోహన్, రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

ఇండ్లను కూల్చడంపై సీఐటీయూ ఖండన


సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్ : మనోహరాబాద్ మండలంలోని కాళ్లకల్‌లో అక్రమ కట్టడాల పేరుతో ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఇండ్లను కూల్చడాన్ని సీఐటీయూ మెదక్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎంతో కష్టపడి ప్రతి రూపాయిని పోగుచేసి ఇండ్లను నిర్మించుకుంటే అనుమతులు లేవని ముందస్తు సమాచారం ఇవ్వకుండా, నోటీసులు ఇవ్వకుండా ఇండ్లను కూల్చాలని ఆదేశాలు జారీ చేసిన సంబంధిత అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని సీఐటీయూ మెదక్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. అనుమతులు లేవంటూ నిరుపేదల ఇండ్లను కూల్చడం హేయమైన చర్య అని ఆయన పేర్కొన్నారు. కాలకల్ పారిశ్రామిక ప్రాంతంలో అనేక వెంచర్లు అనుమతులు లేకుండా ఉన్నాయని వాటికి రాజకీయ అండ దండలు ఉన్నాయని, వాటిని కూల్చడం లేదన్నారు. నోటీసులు ఇవ్వకుండా కూల్చిడంపై సంబంధిత అధికారులే బాధ్యత వహించి, వాటిని మళ్లీ నిర్మించి ఇవ్వాలని, ఇటువంటి వారిని వెంటనే ఉన్నతాధికారులు సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నోటుపుస్తకాల పంపిణీ

నవతెలంగాణ -పాపన్నపేట



పాపన్నపేట మండల పరిధిలోని పొడిచాన్ పల్లి ఉన్నత పాఠశాల, నర్సింగరావు పల్లి ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు హార్ట్ టు హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం నోటు పుస్తకాలు, షూలను అందజేశారు. పొడ్చన్పల్లి ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులు 46 మందికి ఒక్కొక్క విద్యార్థికి 6 నోట్ పుస్తకాలు చొప్పున అందజేశారు. అలాగే నర్సింగరావుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 64 మంది విద్యార్థులకు "షూస్" అందజేశారు. వీటిని దాత చింట జయమ్మ గణేశం సహకారంతో పంపిణీ చేసినట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ వెల్లడించారు. నోట్ పుస్తకాలు, షూల పంపిణీ పట్ల పొడిచన్‌పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్, నర్సింగరావు పల్లి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శైలజ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు లింగారావు, సామ్యా నాయక్ , పెద్దిరాజు, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు శైలజ, చిరంజీవి, భవాని, ప్రసాద్, వెంకటేశం, రవీంద్ర, శ్రీ లక్ష్మీ పరంధాములు, భాగ్యవతి, రవి, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బందిపై దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి

టీఎస్‌యుఈఈయు జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి. జిల్లా కార్యదర్శి రవీంద్ర ప్రసాద్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

విద్యుత్ ఉద్యోగులు సిబ్బందిపై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని టీఎస్‌యు ఈఈ యు జిల్లా గౌరవాధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తూప్రాన్ మండలం ఇమాంపూర్ సబ్ స్టేషన్‌లో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రంగయ్య పల్లి గ్రామ శివారులోని స్టీల్ పరిశ్రమ పక్కన చెట్లను నరుకుతుండగా రంగయ్య పల్లె గ్రామానికి చెందిన స్థానికులు విద్యుత్ ఏడితోపాటు, సిబ్బందిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపాలన్నారు. విద్యుత్ అధికారిని, సిబ్బందిని బూతులు తిడుతూ,కింద పడేసి ఇష్టం వచ్చినట్టు కాళ్లతో తొక్కుతూ, తీవ్రంగా గాయపరచడం హేయమైన చర్య అన్నారు. కావున దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి జైలుకు పంపాలని తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) మెదక్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోందన్నారు లేని పక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడ్వైజర్ స్వామి పాల్గొన్నారు

తపస్సు ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు


నవతెలంగాణ-చేగుంట



ఉపాధ్యాయులు జీవో 317 ద్వారా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, సమస్యలు పరిష్కరించాలని, అలాగే పిఆర్సి కంపెనీ ఏర్పాటు చేయాలని, ఉపాధ్యాయ తపస్ సంఘం మండల అధ్యక్షులు రావుల వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని అనంతసాగర్, ఇబ్రహీంపూర్, బోనాల కిష్టాపూర్, కొండాపూర్, పులిమామిడి పాఠశాలలో తపస్ సంఘం ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ మండల అధ్యక్షుడు రావుల వెంకటేష్ మాట్లాడుతూ జీవో 317 ద్వారా ఉపాధ్యాయుల అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలను పరిష్కరించాలని, పిఆర్సి కమిటీ ఏర్పాటు చేయాలని, మొదటి తారీకు జీతాలు ఇవ్వాలని, పీఈటీ, పండిట్ల పోస్టులను అప్డేట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు సురేందర్, చక్రవర్తి, తపస్ మండల ప్రధాన కార్యదర్శి రేఖ, తపస్ నాయకులు ఆంజనేయులు, అర్చన, తిరుపతి, నరేందర్ ఉపాధ్యాయలు ఈశ్వరయ్య, చల్ల లక్ష్మణ్, మురళీకృష్ణ, నవిత, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



నవతెలంగాణ- మెదక్

యువతీ యువకుల కోసం ఏర్పాటు చేస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మెగా మేళాను సద్వినియోగం చేసుకోవాలని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మెదక్ నియోజకవర్గంలోని 18 ఏళ్ల పైబడిన యువతీ యువకులకు టూ, ఫోర్ వీలర్ వాహనాల డ్రైవింగ్ లైసెన్స్ రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా ఇప్పించడం జరుగుతుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం సరికాదన్నారు. కొన్ని కారణాల వలన లైసెన్స్ తీసుకునే పరిస్థితి లేని వారికి ఇదో అవకాశమన్నారు. 14వ తేది నుంచి ఉచిత లైసెన్స్ కోసం దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజు 200 మందికి స్లాట్ బుకింగ్ చేయడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు ముందుగా లెర్నింగ్‌కు సంబంధించిన రాత పరీక్షలు వ్రాయాల్సి ఉందన్నారు. ఇందులో ఉత్తీర్ణులైన వారికి ముందుగా లెర్నింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. తర్వాత డ్రైవింగ్ నేర్చుకొని టెస్ట్ డ్రైవ్‌లో పాస్ అయిన వారికి లైసెన్స్ అందజేయడం జరుగుతుందన్నారు. వాహన లైసెన్సులు లేని యువత తమ ఆధార్ కార్డు, రెండు ఫోటోలు, మోమో వంటి ధృవీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గంగాధర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, పార్టీ మండల అధ్యక్షుడు అంజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

టీఎస్ఆర్ఎస్ ప్రిన్సిపాల్ వరోధిని

నవతెలంగాణ-మెదక్ : మెదక్ పట్టణంలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలలో బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వరోదిని తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి 6, 7, 8వ తరగతిలో సీట్లు ఖాళీలున్నాయన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ నెల 18 తేదీలోగా స్థానిక పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుతో పాటు బోనఫైడ్ సర్టిఫికెట్, ఒక ఫోటో పాఠశాలలో సమర్పించాలని పేర్కొన్నారు. మెదక్‌లోని పాఠశాలలో 19న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రైతు కష్టం తెలియని కాంగ్రెస్ కు గుణపాఠం తప్పదు

బీఆర్ఎస్ మండల యువ నాయుడు రవితేజ రెడ్డి



నవతెలంగాణ-కొల్చారం

వ్యవసాయానికి మూడు గంటలే సరిపోతుందని అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్‌కు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని బీఆర్ఎస్ మండల యువ నాయుడు యాబన్నగారి రవితేజ రెడ్డి అన్నారు. గురువారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. రైతుల కష్టం తెలియని కాంగ్రెస్ పార్టీకి రైతుల పక్షాన మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆంధ్ర పాలకులు పాలించిన పాలనలో సారవంతమైన సాగు భూములు సాగునీరు లేక బీటలు వారాయని విమర్శించారు. అలాగే నాడు రాత్రి వేళల్లో విడతలుగా త్రీఫేస్ కరెంటు ఇచ్చి ఎంతోమంది రైతులను కరెంటు షాక్, పాముకాటుకు బలిగొన్నది కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు. నేడు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో రైతులకు పూర్తిస్థాయిలో భరోసా కల్పిస్తూ సాగునీటి వనరులతోపాటు రైతు బంధు, రైతు భీమా సౌకర్యం కల్పించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఏదేమైనా రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.

పరిశ్రమల్లో చితికిపోతున్న కార్మికుల బతుకులు

- శ్రమదోపిడి చేస్తున్న యాజమాన్యాలు
- కనీస వేతన చట్టాన్ని సవరించని తెలంగాణ ప్రభుత్వం
- నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల వద్ద కార్మికుల ధర్నా

నవతెలంగాణ-మెదక్

చమటోడ్చి కష్టం చేసే కార్మికుల బతుకులు పరిశ్రమల్లోనే చితికిపోతున్నాయి. పెట్టుబడిదారుల కోరల్లో నలిగిపోతూ వెట్టిచాకిరి చేస్తున్నారు. ప్రభుత్వాలు, పాలకులు కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకున్న దాఖలాలు లేకపోవడంతో యాజమాన్యాలు కార్మిక శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాయి. కార్మికుల పక్షాన నిలవాల్సిన తెలంగాణ ప్రభుత్వం కనీస వేతన చటాన్ని సవరించకుండా నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తుండటంతో కార్మిక లోకం భగ్గుమంటుంది. తెలంగాణ వ్యాప్తంగా 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ పరిధిలో సుమారు 30 వేల పరిశ్రమల్లో కోటి మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఇందులో కేవలం పది శాతం మంది మాత్రమే పర్మినెంట్ కార్మికులు ఉండగా, మిగితా 90 శాతం కాంట్రాక్టు కార్మికులున్నారు. యాజమాన్యాలు కార్మికుల చేత నిబంధనలకు విరుద్ధంగా 12 గంటలు, 14 గంటలు డ్యూటీ చేయిస్తూ కేవలం 8 గంటలకు సంబంధించిన వేతనం మాత్రమే ఇస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా ఓటీలు, బోనస్‌లు, లీవ్‌లు, ఈఎస్ఐ, పీఎఫ్ అనేటువంటి విషయాలను తెలియనీయకుండా, నెలకు 30 రోజులు పని చేయిస్తూ చాలీచాలని జీతాలను చెల్లిస్తూ యాజమాన్యాలు కార్మికుల శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారు. కొన్ని పరిశ్రమల్లో బాలకార్మికులచే పనిచేస్తున్న పరిస్థితులు ఉన్నాయంటే అతిశయోక్తి లేదు. అలాగే చాలా వరకు పరిశ్రమల్లో అత్యధికంగా ఇతర రాష్ట్రాలకు చెందిన వలస కార్మికులే పనిచేస్తుండటం గమనార్హం. వలస కార్మిక చట్టం ప్రకారం యాజమాన్యాలే కార్మికులకు అనువైన నివాస ప్రాంతాలు, బోజన వసతి వంటి సౌకర్యం ఏర్పాటు చేయాల్సి ఉండగా, అది ఎక్కడ అమలుకు నోచుకోవడం లేదు.


కనీస వేతన చట్టాన్ని సవరించని రాష్ట్ర ప్రభుత్వం

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రతి ఐదేళ్లకు ఒక్కసారి కార్మికుల కనీస వేతన చట్టాన్ని ప్రభుత్వం సవరించాల్సి ఉంటుంది. ఉమ్మడి రాష్ట్రంలో 2006, 2007, 2012 సంవత్సరాల్లో కార్మికుల కోసం కొన్ని జీవోలను సవరించారు. ఆ తరువాత ఇప్పటివరకు కనీస వేతన చట్టాన్ని సవరించిన పరిస్థితి లేదు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిన తర్వాత కనీస వేతన సలహా మండలి బోర్డును రెండు దఫాలుగా ఏర్పాటు చేశారు. మొదటిసారి ఏర్పాటు చేసిన సలహా మండలి రూ.15 వేలు కనీస వేతనాన్ని సిఫారసు చేయగా, రెండవ దఫా ఏర్పడిన సలహా మండలి రూ.18 వేలు కనీస వేతనాన్ని ఇవ్వాలని సిఫార్సు చేశారు. 2021లో రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల కనీస వేతనాన్ని రూ.18 వేలుగా నిర్ణయిస్తూ ఐదు జీఓలను నోటిఫైడ్ చేయడం జరిగింది. ఇదే క్రమంలో రాష్ట్రంలో ఉన్న యాజమాన్య సంఘాలు సీఎం కేసీఆర్‌తో పాటు పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌ను కలిసి ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం కార్మికులకు వేతనాలిస్తే పరిశ్రమలను మూసివేసి, ఇతర రాష్ట్రాలకు పరిశ్రమలను తరలించాల్సి వస్తుందని చెప్పడంతో ఆ జీవోలన్ని పడకేసిన పరిస్థితి నెలకొందనే వాదనలు వినిపిస్తున్నాయి. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, సర్పంచ్ లు, ఎంపీటీసీల వేతనాలతో పాటు ప్రభుత్వ, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు రెండుసార్లు పిఆర్సి పెంచడం జరిగింది కానీ ప్రైవేట్ పరిశ్రమల యాజమాన్యాలు ఇచ్చే జీతాలను పెంచడానికి మాత్రం ప్రభుత్వం జీవోలు ఇవ్వకపోవడం పట్ల పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కార్మికుల పక్షాన సిఐటియు పోరుబాట

పెట్టుబడిదారుల చెరలో నలిగిపోతున్న కార్మికుల పక్షాన సీఐటీయూ పోరుబాటకు నడుంబిగించింది. రాష్ట్రంలోని ఆయా జిల్లాల్లో నెలకొల్పిన పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను తెలుసుకునేందుకు పది రోజుల పాటు జీపు యాత్ర నిర్వహించింది. తెలంగాణలో కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జూలై 4న ప్రారంభమైన జీపు జాత జులై 13న ముగిసింది. ఈనెల 14న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గంతో అన్ని జిల్లాల కలెక్టరేట్ల వద్ద ధర్నా నిర్వహించనున్నారు.

కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలి



పరిశ్రమల్లో యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా పని చేయిస్తూ పెద్ద ఎత్తున కార్మికుల శ్రమదోపిడికి పాల్పడుతున్నాయి. 15 ఏళ్లుగా కనీస వేతన సవరణ చట్టాన్ని సవరించడం లేదు. చాలా దయనీయమైన పరిస్థితుల్లో కార్మికులు కాలం వెల్లదీస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వానికి పెట్టుబడిదారుల ప్రయోజనం తప్ప తెలంగాణ కార్మికుల ప్రయోజనాలు అవసరం లేదనే విషయం స్పష్టమవుతుంది. కార్మిక వర్గ శ్రేయస్సుకు ప్రభుత్వాలు పనిచేయాల్సిన అవసరం ఉంది. కార్మికుల కనీస వేతన చట్టాన్ని సవరించి కార్మికులకు రూ.26 వేతనం చెల్లించాలి.

- జే. మల్లికార్జున్,
సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సలహా మండలి సభ్యులు

ప్రభుత్వంపై కార్మికవర్గం అసంతృప్తి



తెలంగాణ వచ్చిన తర్వాత అన్యాయానికి గురైన వర్గం ఏదైనా ఉంది అంటే అది కార్మిక వర్గం అని చెప్పాలి. ఐదేళ్లకు ఓ సారి కనీస వేతన చట్టాన్ని సవరించాల్సి ఉండగా అమలుకు నోచుకోవడం లేదు. దీంతో ప్రభుత్వ తీరు పై కార్మికవర్గం తీవ్ర అసంతృప్తితో ఉంది. ప్రభుత్వం కనీస వేతన సవరణ చేయకపోవడం వలన పెట్టుబడిదారులు కోట్ల లాభాలను ఆర్జిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని కార్మికుల కోసం కనీస వేతన చట్టాన్ని సవరించాలి.

- భూపాల్, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

అక్రమ కట్టడాలను కూల్చివేసిన అధికారులు

- నోటీసులు ఇవ్వకుండా ఎలా కూలుస్తారంటూ బాధితుల ఆందోళన
- జేసీబీలకు అడ్డుగా పడుకుని రాళ్ళతో దాడులు
- ఇద్దరి మధ్య ఉన్న భూసమస్యతో గ్రామంలో రేపిన చిచ్చు
- అక్రమ కూల్చివేతలను అడ్డుకున్న మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి
- బాధితులకు న్యాయం చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా
- పెద్ద ఎత్తున నిలిచిపోయిన వాహనాలు









నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

అక్రమ కట్టడాల కూల్చివేతలు గ్రామంలో తీవ్ర ఉద్రిక్తలకు దారితీసింది. కనీసం నోటీసులు ఇవ్వకుండా సమాచారం లేకుండా ఉదయాన్నే దాడులు చేయడం హేయమైన చర్య అంటూ బాధితులు తిరిగి జేసీబీలపై రాళ్ళతో దాడులకు పాల్పడ్డారు. భారీ పోలీసు బందో బస్తు మధ్య అధికారులు ఇండ్లను కూల్చి వేస్తుండడంతో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో ప్రజలతో వెళ్లి కూల్చివేతలను అడ్డుకోవడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసులకు నర్సారెడ్డిలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కూల్చివేతలతో గ్రామమంతా ఒక్క సారిగా రోడ్డుపైకి వచ్చి అధికార పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గ్రామం బంద్‌కు పాల్పడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు. ఈ సంఘటన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజక వర్గంలోని మనోహరాబాద్ మండలం కాళ్ళాకల్‌లో జరిగింది. ఇద్దరి మధ్య ఉన్న భూవివాదాలతో ఇరువురు చేసుకున్న ఫిర్యాదులతో గ్రామానికి చేటుగా మారింది. కాళ్ళాకల్ గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ తుమ్మల రాజుయాదవ్‌కు తుమ్మల మోహన్ లకు ఇద్దరి మధ్య భూవివాదాలు కొనసాగుతున్నాయి. కాగా తుమ్మల రాజుయాదవ్ మోహన్ అనే వ్యక్తి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా జీప్లస్ టు కాకుండా అదనపు భవన నిర్మాణాన్ని చేపడుతున్నాడని, ఇంటిని కూల్చేయాలంటూ గ్రామపంచాయతీలో ఫిర్యాదు చేశాడు. దాంతో కార్యదర్శి పై అధికారుల దృష్టికి తీసుకెల్లడంతో కలెక్టర్ గ్రామంలో ఉన్న అక్రమ నిర్మాణాలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాలతో డీపీవో గ్రామంలో ఉన్న అక్రమ నిర్మాణాలను గుర్తించి, అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చేయాలంటూ నర్సాపూర్ డీఎల్‌పీవో యాదగిరితో స్పెషల్ టీంను ఏర్పాటు చేశారు. సుమారు రెండు వందల మంది కార్యదర్శులతో పాటు హెచ్ఎండీఏ ఎన్‌ఫోర్స్ అధికారులు కలిసి ఉదయం మూడు గంటల వరకే గ్రామానికి చేరుకుని అక్రమంగా నిర్మించినట్టు గుర్తించిన 25 ఇండ్లలో సుమారు 9 ఇండ్లను జేసీబీల సహాయంతో కూల్చేశారు. దాంతో బాదితులు తమకు ఎలాంటి సమాచారం లేకుండా ఎలా కూలుస్తారని జేసీబీ యంత్రాలకు అడ్డు తగిలి రాళ్ళతో దాడులకు పాల్పడ్డారు. దాంతో అధికారులు వెనుదిరిగినప్పటికి అప్పటికే పెద్ద ఎత్తున ప్రజలు బాదితులు ధర్నాకు దిగారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, జిల్లా యువజన నాయకురాలు ఆంక్షారెడ్డిల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై బైఠాయించి బాధితులకు న్యాయం చేయాలంటూ ముఖ్యమంత్రి నియోజకవర్గంలోనే నిరుపేదలను రోడ్డుపైకి తీసుకువస్తున్నారని వెంటనే బాధితులకు న్యాయం చేయాలంటూ కేసీఆర్, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దాంతో రోడ్డుకు ఇరువైపులా పెద్ద ఎత్తున వామనాలు నిలిచిపోయాయి. అనంతరం పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నర్సారెడ్డిని పోలీసు వాహనంలో గజ్వేల్‌కు తరలించారు. అయినప్పటికి నర్సారెడ్డి తిరిగి కాళ్ళాకల్‌కు వేరే దారిగుండా చేరుకుని గ్రామంలో బంద్ నిర్వహించి స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ముందు బైఠాయించారు. కూల్చివేతలకు కారణమైన రాజుయాదవ్, మొహన్ ఇండ్ల వద్ద బాధితులు ప్రజలు దాడులకు పాల్పడ్డారు. నానా బూతుమాటలు తిట్టారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఎలా కూలుస్తారని వెంటనే అధికారులు వచ్చి బాధితులకు న్యాయం చేయాలంటూ నర్సారెడ్డి కోరడంతో తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి, మనోహరాబాద్ తహశీల్దార్ భిక్షపతిలు గ్రామ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్‌తో కలిసి గ్రామంలో కూల్చివేసిన ఇండ్లను పరిశీలించి నష్టంపై విచారణ చేశారు. అనంతరం స్థానిక నాయకులు పురం రవిముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్‌లు రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో అతను అందుబాటులో లేకపోవడంతో బాధితులకు గృహలక్ష్మి పథకం కింద పరిహారం అందజేస్తామనే ఆదేశాలతో వారు బాధితులకు హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు.

పంచాయతీ కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తే సహించేది లేదు

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి
- 8వ రోజుకు చేరిన కార్మికుల సమ్మె
- ఒంటి కాలిపై నిలుచుని నిరసన
- సమ్మెకు కత్తి కార్తీక గౌడ్ సంఘీభావం









నవతెలంగాణ-నార్సింగి

తమ డిమాండ్ల సాధనకు పంచాయతీ కార్మికులు చేపడుతున్న సమ్మెను విరమింప జేయాలని బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు గౌలికర్ బాలమణి, సీఐటీయూ జిల్లా సెక్రెటరీ ఆసిఫ్‌లు అన్నారు. పంచాయితీ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం ఎనిమిదవ రోజుకు చేరుకుంది. మండల కేంద్రంలోని పంచాయితీ కార్మికుల సమ్మె శిబిరాన్ని వారు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బాలమణి, ఆసిఫ్‌లు మాట్లాడుతూ పంచాయితీ కార్మికులు తమ సహేతుకమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఎన్నో సార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్నారనీ, కానీ ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో సమ్మె బాట పట్టారన్నారు. కరోనా కాలంలో ప్రజలు తమ ప్రాణాలు కాపాడుకోవడం కోసం ఇళ్ళల్లో నుంచి బయటకు రాలేదని, ఆలాంటి సమయంలో కూడా ప్రాణాలకు ఫణంగా పెట్టి గ్రామాలలో పారిశుధ్య పనులు చేస్తూ మోరీలను శుభ్ర పరిచారనీ, కరోనా సంక్రమించిన వీధులలో మందులు చల్లారన్నారు. చనిపోయిన వారికి అవసరమైన చోట అంత్యక్రియలు చేశారని అలాంటి వారి సమస్యలను ప్రభుత్వం పెడచెవిన పెట్టడం, కార్మికుల పట్ల చిత్త శుద్ధి లేని ప్రభుత్వ వైఖరిని తెలుపుతుందని మండిపడ్డారు. సమ్మె వల్ల గ్రామాలలో చెత్త పేరుకు పోతుందని, వెంటనే విధులలో చేరి చెత్తను తరలించాలని, లేని పక్షంలో వారి స్థానంలో వేరే వారితో పని చేయిస్తామని కొంత మంది సర్పంచులు, కార్యదర్శులు కార్మికులను బెదిరిస్తున్నారని, ఇలాంటి బెదిరింపులకు తాము భయపడేది లేదని, సీఐటీయూ ఎల్లప్పుడూ కార్మికుల వెంట ఉంటుందని స్పష్టం చేశారు. కొన్ని చోట్ల ప్రైవేట్ వ్యక్తులతో సఫాయి పనులు చేయిస్తున్నారని, ఒక్కో మనిషికి ఎనిమిది వందల నుంచి వెయ్యి రూపాయలు చెల్లిస్తున్నారని, వాటికి బడ్జెట్ ఎక్కడ నుంచి సమకూరుతుందని ప్రశ్నించారు. బయట వ్యక్తులకు దాదాపు వెయ్యి రూపాయలు చెల్లిస్తున్న పనికి తమకు రోజుకు రూ.285 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. తాము న్యాయ బద్దంగా నెలకు పీ.ఆర్.సీ ప్రకారం రూ.15,600 మాత్రమే డిమాండు చేస్తున్నామన్నారు. పర్మనెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, మల్టి పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ఈ.ఎస్.ఐ, పి.ఎఫ్ లాంటి పథకాలు ఇవ్వాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోక పోగా బెదిరింపులకు గురి చేస్తోందన్నారు. సీఐటీయూ కార్మికులకు సీఐటీయూ అండగా ఉంటుందన్నారు. అవసరమైతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ సందర్భంగా కార్మికులను బెదిరింపులకు గురి చేస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ కార్యాలయంలో బాలమణి కార్మికులతో పాటు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల ఆధ్యక్షుడు చీగులపల్లి నారాయణ, కోశాధికారి దొంతి రాజు నార్సింగి గ్రామ పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

సంఘీభావం తెలిపిన కత్తి కార్తీక

పంచాయితీ కార్మికుల సమ్మె కొనసాగుతున్న తరుణంలో పలువురు నాయకులు సంఘీభావం తెలిపారు. నార్సింగి మండల కేంద్రంలో పంచాయితీ కార్మికుల సమ్మె శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి, పార్టీ దుబ్బాక నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా కార్తీక మాట్లాడుతూ పంచాయితీ కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇరవై ముప్పై సంవత్సరాల నుండి పని చేస్తున్నా పంచాయితీ కార్మికులకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించలేక పోతుందని, ఒకే కార్మికునితో వివిధ రకాల పనులు చేయించడం ఎంత వరకు సమంజసమని, వారికి ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు అని ప్రశ్నించారు. నార్సింగి గ్రామ పంచాయితీ కార్మికుడు రోమాల లక్ష్మయ్య గత ముప్పై సంవత్సరాల నుండి పని చేస్తున్నాడని ఆరుగురు సర్పంచులు అతని కళ్ళ ముందు మారారని, కానీ అతని బ్రతుకు మాత్రం మారలేదని ఆమే వాపోయారు. లక్ష్మయ్య లాంటి వారెందరో ఉన్నారని వారి బ్రతుకులకు ప్రభుత్వం భరోసా నివ్వలేక పోతుందని, వారికి ఆరోగ్య సమస్యలోస్తే ఈ.ఎస్.ఐ లేదని, ముసలితనం లో ఆదుకోవడానికి పీ.ఎఫ్ లేదని, చాలీ చాలని జీతాలతో జీవితాలు నెట్టు కొస్తున్నారని, ప్రభుత్వం తక్షణమే మల్టి పర్పస్ విధానాన్ని రద్దు చేసి, ఉద్యోగ భద్రత కల్పిస్తూ పెర్మనెంట్ చేయాలని, జీతాలను పెంచాలన్నారు. సమ్మె చేస్తున్న కార్మికులకు వెంటనే సమ్మె విరమించాలని లేని పక్షంలో లో వేరే వారిని పనిలోకి తీసుకుంటామని బెదిరించడం సమంజసం కాదని, కాంగ్రెస్ పార్టీ ఎల్లపుడూ కార్మికులకు అండగా నిలిచిందని, ఇకపై కూడా నిలుస్తుందని ఈ సందర్భంగా కత్తి కార్తీక గౌడ్ అన్నారు. కార్మికుల సంఘీభావ కార్యక్రమంలో కార్తీక గౌడ్ తో పాటు టీ.పీ.సీ.సీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్నాల్ శ్రీనివాస్ రావు, సిద్దిపేట జిల్లా సేవాదళ్ కార్యదర్శి మిద్దె భూపాల్ గౌడ్, నార్సింగి మండల నాయకులు కుమ్మరి రవీందర్, భీమగారి హరికిషన్, అశోక్ గౌడ్, ఎల్లం, బిక్షపతి, శంకర్ మైనారిటీ నాయకులు ఖలీల్, జహీర్, కబీర్, ఆసిఫ్, మక్బూల్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జాక్ ఇచ్చిన పిలుపుతో చేపట్టిన సమ్మె 8వ రోజుకు చేరుకుంది. గురువారం మనోహరాబాద్‌లో గ్రామ పంచాయతీ కార్మికులు ఒంటి కాలిపై నిలుచుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ మాట్లాడుతూ గత ఎనమిది రోజులుగా సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేపడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 17 గ్రామపంచాయతీల కార్మికులు వీరేష్, స్వామి, చంద్రయ్య, కిష్టయ్య, రాములు, భిక్షపతి, అంజయ్య, నారాయణ, శంకరయ్య, ఇందిర, సులోచన, నర్సమ్మ, లక్ష్మి, సుజాత, యాదమ్మ, కవిత, చిలకమ్మ, శాంతమ్మ, పోచమ్మ, మైసమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల కేంద్రంలో వారం రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు అంగడి బజార్లో చేస్తున్న సమ్మె గురువారం నాటికి ఎనిమిదవ రోజుకు చేరింది. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని వారం రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించు కోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కళ్లకు నల్ల గుడ్డలు కట్టుకొని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన కోరికలు తీర్చాలని కోరారు. ప్రవీణ్, రాములు, మల్లేశం, రవి, కిషన్, ఇందిరా, నర్సవ్వ, నాగవ్వ , ఎల్లవ్వ రాజావ, ఏసు, దేవుని రాజు, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

హరిత వనాలు చాలా బాగున్నాయి

హరిత హారం ఓఎస్‌డి ప్రియాంక వర్గీస్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గ్రామాలలో చేపడుతున్న హరితహర హరిత వనాల పెంపకం చాలా బాగుందని సీఎంవో స్పెషల్ ఆఫీసర్ హరితహారం ఓఎస్‌డి ప్రియాంక వర్గీస్ సంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం తూప్రాన్ మండలం మల్కాపూర్, గుండ్రెడ్డిపల్లి, దాతర్పల్లి గ్రామాలలో చేపడుతున్న హరితహారం కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ రాజర్షిషాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాలలో వర్షాకాలం సీజన్ కావడంతో ఎక్కువగా మొక్కలను నాటాలని సూచించారు. అందుకు అనుగుణంగా వివిధ రకాల పండ్ల మొక్కలను పెంచాలని అధికారులకు సూచించారు. దాతర్‌పల్లిలో బృహత్ పల్లె ప్రకృతీ వనం, గుండ్రెడ్డిపల్లిలో సంపద వనాలు, మల్కాపూర్ ఆదర్వ గ్రామంలో పల్లె ప్రకృతీ వనాలు, ఫారెస్టు హరిత వనాలు, నర్సరీ, డంపింగ్ యార్డులోని హరిత వనాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే హరిత వనాలలో మరికొన్ని పండ్ల మొక్కలను పెంచాలని సూచించారు. మల్కాపూర్‌లోని పల్లె ప్రకృతీ వనంలోని బుద్ధ విగ్రహానికి పూల మాలలు వేశారు.



అనంతరం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, డీఆర్‌డీవో శ్రీనివాస్, డీఎఫ్ఓ రవిప్రసాద్, ఎంపీడీవో అరుంధతి, సర్పంచ్‌లు మన్నె మహాదేవి నవీన్, తదితరులు పాల్గొన్నారు..

ఎగిసే తారాజువ్వలు చిత్రాన్ని తిలకించిన మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



నవతెలంగాణ- గజ్వేల్: విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఎగిసే తారాజువ్వాలు చిత్రం దోహదపడుతుందని మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. గురువారం గజ్వేల్‌లో చిన్నారుల చిత్రం ఎగిసే తారజువ్వాలు సంతోషి టాకీస్‌లో శిరిడీ సాయి చిల్డ్రన్స్ ఫిలిం సొసైటీ తెలంగాణ డిస్ట్రిబ్యూటర్ పెద్దపల్లి జిల్లా అల్లం వినోద్ కుమార్ రెడ్డి, గజ్వేల్ సబ్ డిస్ట్రిబ్యూటర్ బత్తిని నరేష్ ఆధ్వర్యంలో ప్రదర్శిస్తున్న చిత్రం ఎగిసే తారాజువ్వలు ప్రజ్ఞాపూర్ విద్యార్థిని విద్యార్థులు వీక్షించారు. చిత్ర ప్రదర్శన సందర్శించిన మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు విద్యతో పాటు సృజనాత్మత,విజ్ఞాన సంపద అలవర్చుకోవాలని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రదర్శిస్తున్న ఎగిసే తారజువ్వలు ప్రతి.విద్యార్థి చూడవలసిన చిత్రం అని. చిత్రంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం చక్కగా విశ్లేషణ ఉందని ఎగిసే తారాజువ్వలు చిత్ర బృందానికి అభినందనలు తెలిపి అలాగే ఇక్కడ ప్రదర్శింప చేస్తున్న బత్తిని నరేష్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయుద్దీన్, కౌన్సిలర్ చందు,బిఆర్ ఎస్ యువ నాయకులు ఎన్ సీ సంతోష్, కొమరవెల్లి శంకరయ్య,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ- గజ్వేల్

మనోహరాబాద్‌లో ట్రీ కటింగ్ చేస్తున్న విద్యుత్ సిబ్బందిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన దుండగులను కఠినంగా శిక్షించాలని గజ్వేల్ మండలం 400 కె.వి కొడకండ్ల సబ్‌స్టేషన్ ముందు గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా కంపెనీ అధ్యక్షుడు చంద్ర రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాటం మధు మాట్లాడుతూ నిత్యం వెలుగులు నింపుతున్న విద్యుత్ ఉద్యోగులపై దాడి చేసి భయభ్రాంతులకు గురి చేయడం తగదన్నారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గుంటుపల్లి సధాకర్ జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా ఆఫీస్ బ్రదర్ యాదగిరి, కైలాసం నాయకులు బాబ్బరి చంద్రం, యాదగిరి గౌడ్, బండ్ల శ్రీనివాస్, కుమార్ స్వామి, ఎల్లం, రమేష్, కనకయ్య. గిరిబాబు, శ్రీనివాస్, బాలాజీ, పరశురాములు, లింగం, కిషన్, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులను బెదిరింపులు మానుకోవాలి

















నవతెలంగాణ-తొగుట

అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామ పంచాయతీ కార్మికులను బెదిరించడం మానుకోవాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.భాస్కర్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె 8వ రోజుకు చేరుకున్న సందర్భంగా సీఐటీయూ పక్షాన వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించి జీవో ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని డిమండ్ చేశారు. జీవో నెంబర్ 51 ప్రకారం అక్రమ తొలగింపులు సరికాదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను తెచ్చి కార్మికులను కట్టు బానిసలుగా తయారు చేస్తుందని ఆరోపించారు. ప్రధాని మోడీ పార్లమెంటు సాక్షిగా రోజుకు రూ.178 ప్రకటించడం దుర్మార్గమన్నారు. ఏళ్ల తరబడి గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించక పోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నిద్రలేచిన నుంచి గ్రామంలో చెత్త ఊడుస్తూ... రోడ్లను, మురికి కాలువ లు శుభ్రం చేస్తున్న వారిని ఆరోగ్యపరంగా అనేక సమస్యలు వెంటాడుతున్నా వారి బాగోగులు పట్టిం చుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలను పెంచి, మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో ప్రకారం గ్రామ పంచాయితీల్లో పని చేసే కార్మికులందరికీ న్యాయం చేసే వరకు తాము సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు శంకర్, మల్లేశం, నాగరాజు, రాములు, కనకవ్వ, అక్కవ్వ, శ్యామల, నర్సవ్వ పాల్గొన్నారు.

నవతెలంగాణ దుబ్బాక రూరల్

ఎనిమిది రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తుంటే వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సింగిరెడ్డి నవీన అన్నారు. దుబ్బాక మండల కేంద్రంలో జీపి కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం నాటికి 8వ రోజుకు చేరిన సందర్భంగా వారికి ఆమె మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్మికులను విధుల్లోకి చేరాలని అధికారులు వేధింపులకు గురిచేయడం ఆపాలన్నారు. జీవో నంబర్ 51 నీ రద్ద చేయాలని, జీవో 60 ప్రకారం కార్మికుల డిమాండ్లను తీర్చాలని కోరారు. సమస్యలు తీరని ఎడల సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో జీపి ల నుండే ప్రభుత్వానికి చరణ గీతం పాడే సమయం ఆసన్నమైందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు శ్రీనివాస్, ప్రశాంత్, రవి, రాకేష్ ,రాజవ్వ ,దుర్గవ్వ, శ్యామల పాల్గొన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ఐఓసి కార్యాలయం వద్ద గజ్వేల్ మండలం గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు గురువారం సీఐటీయూ సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు సందిటి రంగారెడ్డి మద్దతు తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను క్రమబద్ధీకరించాలని, బిల్ కలెక్టర్, కారోబార్ లను సహాయ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ చట్టాలను వెంటనే రద్దు చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను క్రమబద్ధీకరించాలి అన్నారు. జీవో నెంబర్ 51 వెంటనే సవరించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, గ్రాట్యూటీ వంటి సౌకర్యాలు కల్పించి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఆదివారాలు, పండగ సెలవులు, జాతీయ అర్జిత సెలవు దినాలు అమలు చేయాలని అన్నారు. మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటి యూనియన్ గ్రామపంచాయతీ కార్మిక మండల నాయకులు నాయకులు బెజుగామ స్వామి మహాలక్ష్మి నాంపల్లి లచ్చయ్య యాదయ్య నాగరాజు తిరుపతి నరసింహులు రమేష్ యాదగిరి పాల్గొన్నారు

నవతెలంగాణ- దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె గురువారం నాటికి ఎనిమిదో రోజుకు చేరింది. సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు గొడ్డుపర్ల భాస్కర్ పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించి జీవో ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆయా గ్రామాలలో ప్రజా ప్రతినిదులు, అధికారులు వేధింపులు మానుకోవాలని హెచ్చరించారు. జీవో నెంబర్ 51 ప్రకారం అక్రమ తొలగింపులు చేయరాదని తెలిపారు. కేంద్ర బిజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను తెచ్చి కార్మికులను కట్టు బానిసలుగా తయారు చేస్తుందని విమర్శించారు. రోజుకు 178 రూపాయలుగా సాక్షాత్తు ప్రధాని మోడీ పార్లమెంటులో ప్రకటించడం దుర్మార్గమన్నారు. ఏళ్ల తరబడి గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నిద్రలేచిన నుంచి గ్రామంలో చెత్త ఊడుస్తూ, రోడ్లను, మురికి కాలువలు శుభ్రం చేస్తున్న వారిని ఆరోగ్యపరంగా అనేక సమస్యలు వెంటాడుతున్నా వారి బాగోగులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలను పెంచి, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో ప్రకారం గ్రామ పంచాయతీల్లో పని చేసే కార్మికులందరికీ న్యాయం చేసే వరకు తాము సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు బాలరాజ్, సఫాయి కార్మిక సంఘం అధ్యక్షుడు బోటుక రాములు, రాజలింగు నాగరాజు, మల్లేశం, నర్సింలు, బబ్రు మమత,భాగ్య, అలువాల రమ, బుచ్చవ్వ, కనకవ్వ, లక్ష్మి, బాలవ్వ, నర్సవ్వ, బ్యాటరి కిషన్, దాదాఖాన్, ఎగ్బల్, బ్యాగరి లచ్చయ్య, రవి, శ్రీను, సాయిలు, అశోక్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ చేర్యాల మండల అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట చేస్తున్న సమ్మె గురువారం 8వ రోజుకు చేరుతుంది. సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి మండల కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో వంటవార్పు కార్యక్రమాన్ని నిర్వహించి, జాతీయ రహదారి పై రాస్తారోకో చేస్తూ కాంగ్రెస్ నాయకులతో కలిసి కార్మికులు భోజనాలు చేశారు.అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో గ్రామపంచాయతీ కార్మికులకు కీలకపాత్ర పోషిస్తున్నారని, వారి సేవలు గ్రామాలకు ఎంతో అవసరం వారికి కనీస వేతనం అందించి న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని లేని పక్షంలో రాబోయే రోజులలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆకునూరు ఎంపీటీసీ సుంకరి శ్రీధర్ గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ కొమ్ము రవి,చేర్యాల పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు,ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు వెలుగల దుర్గయ్య కాటం శ్రీనివాస్,పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు పంతం రాజు, రమేష్,బిక్షపతి, సాయిబాబా, శంకర్, కరుణాకర్, మల్లమ్మ, పరమేశ్వరి,కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

జీపి కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు వారికి తాము అండగా ఉంటామని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ డిమాండ్ చేశారు. దుబ్బాక మండలంలో 8వ రోజు కొనసాగుతున్న సమయంలో ఆమె కార్మికులకు గురువారం మద్దతు తెలిపారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ 30 ఏళ్లుగా గ్రామపంచాయతీలో కార్మికులు పనిచేస్తున్నారని, నేడు వారు న్యాయబద్ధంగా చేస్తున్న సమ్మె చేస్తుంటే అధికారులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.పంచాయతీ కార్మికుల ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం కార్మికులందరికీ రూ. 19,600 వేతనం చెల్లించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు తమ మద్దతు కాంగ్రెస్ పార్టీ తరఫున ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఐరేని సాయితేజ గౌడ్,టిపిసిసి మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్నల్ శ్రీనివాసరావు, మిద్దె భూపాల్ గౌడ్ (సిద్దిపేట జిల్లా సేవాదళ్ కార్యదర్శి),అశోక్ గౌడ్,ఎల్లం, కుమ్మరి రవీందర్,మగ్బుల్,కాశిబోయిన శ్రీనివాస్, చాకలి నాగరాజు, అరుణ్ కుమార్, శ్రీనివాస్, నవీన్ గౌడ్, అంజా గౌడ్, ఐరేని సాయితేజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరు దొడ్డి


కార్మికులు సంఘటితంగా ఉంటే ఏదైనా సాధించవచ్చునని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రస్తావిస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె కొనసాగుతోంది. సమ్మెకు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు గురువారం జీపీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయకుండా మొండిగా వ్యవహరిస్తుందన్నారు. కార్మికులకు వెంటనే కనీస వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలకు అవార్డులు రావడానికి కృషి చేసే కార్మికులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. అవార్డులు రాగానే గొప్పలు చెప్పుకునే మంత్రులు హరీష్ రావు, కేటీ రామారావు నేడు కార్మికులు సమ్మె చేస్తున్న పట్టించుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు దేవరాజు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేష్ గౌడ్, నాయకులు మల్లేశం, అమర్, భాను పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్

గ్రామపంచాయతీ పారిశుద్ధ్య, కారోబార్, బిల్ కలెక్టరులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో రాయపోల్ మండల కేంద్రంలో గురువారం కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ మండల అధ్యక్షులు భారత్ మాట్లాడుతు గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.19 వేలు వేతనం ఇవ్వాలన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబానికి ప్రభుత్వమే రూ.10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 51ను సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఆదివారం, పండుగ సెలవులు జాతీయత సెలవు దినాలలో అమలు చేయాలన్నారు. బీఎస్పీ అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్టు పారిశుద్ధ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేయడంతో గ్రామాలన్నీ అపరిశుభ్రంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో కార్మికులు నర్సింలు, సాయికుమార్, నవీన్, పారిశుద్ధ్య భరత్, ఎల్లం, నరసయ్య లక్ష్మి, స్వామి, బాలరాజ్, బిక్షపతి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ

- హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

వివిధ సందర్భాల్లో ప్రమాదవశాత్తు మృతి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు, పార్టీ సభ్యుల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం కలిగి మృతి చెందిన కుటుంబాలకు గురువారం హుస్నాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ. 2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కులను ఎమ్మెల్యే సతీష్ కుమార్ అందజేశారు. కోహెడ మండలం గుండారెడ్డి పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మద్దెల లక్ష్మణ్ మృతి చెందగా వారి సతీమణి లావణ్య పార్టీ ఇన్సూరెన్స్ రూ 2 లక్షల విలువ గల ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ఇన్సూరెన్సు సౌకర్యం కల్పిస్తోందని అన్నారు.

చెత్త ఏరివేతతో శుభ్రత



నవతెలంగాణ-సిద్దిపేట

స్వచ్ఛ సిద్దిపేట లో భాగంగా ప్రతిరోజు వార్డులో నడుస్తూ చెత్త ఏరివేయడంతో పట్టణం పరిశుభ్రంగా ఉంటుంద ని మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు కమిషనర్ సంపత్ కుమార్, మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, వార్డు కౌన్సిలర్ తాడూరి సాయి ఈశ్వర్‌గౌడ్ స్పందించారు. గురువారం 40వ వార్డులో నడుస్తూ చెత్తను ఎరివేశారు. ప్రజలతో వారు మాట్లాడుతూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల న్నారు. నీరు నిలవకుండా ఉంచుకోవాలని సూచించారు.

ప్రగతిభవన్‌లో మంత్రి కేటీఆర్‌ను కలిసిన నాయకులు



నవతెలంగాణ -జగదేవపూర్

ప్రగతి భవన్లో రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కల్వ కుంట్ల తారక రామారావును గురువారం మర్యాదపూర్వకంగా మెదక్ డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజి రెడ్డి, ములుగు ఆత్మ కమిటీ చైర్మన్ గుండ రంగారెడ్డి, ములుగు పిఏసిఎస్ వైస్ చైర్మన్ నరేష్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దుంబాల లింగారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ములుగు జనరల్ సెక్రెటరీ బాబుగౌడ్, మనోహరాబాద్ ఎంపీటీసీ పొట్టోల్ల వెంకటేష్ గౌడ్, అనిల్ మొగిలి కలిశారు. పార్టీని పటిష్టం చేయాలని సూచించారు.

పార్టీ అండగా ఉంటుంది

- చైర్మన్ రవీందర్ రెడ్డి



నవతెలంగాణ - సిద్దిపేట

టీఆర్ఎస్‌ను నమ్ముకుని పార్టీలో చేరుతున్న వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి అన్నారు. బీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి మంచె నర్సింలు ఆధ్వర్యంలో బీఎంఎస్ ఆర్చ్ ఫార్మా సంఘం ప్రతినిధులు బీఆర్‌టీయూ అనుబంధమైన ఆర్చ్ ఫార్మా కార్మిక సంఘంలో చేరారు. వారికి బీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీ తరపున స్వాగతం పలుకుతూ, కండువా వేసీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంచే నర్సింలు మాట్లాడుతూ బీఎంఎస్ నుండి నర్సింగోజు నాగరాజు, ఐరేని నర్సయ్య, పల్లె వెంకటేష్, బండోజు కృష్ణమోహన్ చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో బి ఆర్ టి యు ఆర్చ్ ఫార్మా ప్రధాన కార్యదర్శి కిషన్, కోశాధికారి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీరశైవులంతా హక్కులు సాధించుకోవాలి

- సిద్దిపేటలో 23న వీరశైవ లింగాయత్ మహాసభ



నవతెలంగాణ-కొమురవెల్లి

వీరశైవులంతా ఒక్కటై ప్రభుత్వం నుంచి రావాల్సిన హక్కులను సాధించుకోవాలని ఆకుల భద్రప్ప పిలుపునిచ్చారు. కొమురవెల్లి మల్లన్న ఆలయ అర్చక బృందంతో కలిసి సిద్దిపేటలో నిర్వహించే మహాసభ పత్రికను గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని వీరశైవ విద్యార్థుల కోసం విద్యారంగంలో ఓబిసిని సాధించాలని తెలిపారు. ప్రతి జిల్లా కేంద్రంలో రుద్రభూమితో పాటు బసవ భవనాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఈ మహాసభ ద్వారా విజ్ఞప్తి చేస్తామన్నారు. ఈ నెల 23న సిద్దిపేటలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించే వీరశైవ లింగాయత్ మహాసభ ను విజయవంతం చేయాలని కోరారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, స్థానాచారి పడిగన్న గారి మల్లయ్య, బి యాదగిరి, పత్తి శంకరయ్య, ఆకుల ప్రశాంత్ కుమార్, మహదేవుని సాంబయ్య, పడిగన్నగారి మల్లికార్జున్, భాస్కర్, రవి, వినయ్ కుమార్, శివ ప్రసాద్, పి. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

చేర్యాలలో 100 ఫీట్ల జాతీయ రహదారి

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణంలో జాతీయ రహదారి 365బీ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు జాతీయ రహదారుల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చేర్యాల మున్సిపల్ కమిషనర్‌కు లేఖ రాశారు. లేఖలో పట్టణంలో రోడ్డు మధ్యలో నుండి ఇరువైపులా 50 ఫీట్లు ఉండే విధంగా మొత్తం డ్రైనేజీలతో కలిపి 100 ఫీట్ల జాతీయ రహదారి నిర్మించనున్నారని, అందుకోసం చేర్యాల పట్టణంలో ఉన్నటువంటి రోడ్డును ఆక్రమించిన వాటిని తొలగించి వంద ఫీట్ల రోడ్డును జాతీయ రహదారుల కాంట్రాక్టర్‌కి అప్పగించాలని నేషనల్ హైవేస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేర్కొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-తొగుట

మృతుని కుటంబాన్ని పరామర్శించామని జిల్లా కాంగ్రెస్ నాయకులు యెన్నం భూపాల్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని జప్తి లింగారెడ్డి పల్లి గ్రామంలో ఇటీవలే మరణించిన సింగటం మహేష్ కుటుంబాన్ని పరామర్శించామన్నారు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఆ కుటుంబానికి రూ.50 కిలోల బియ్యం అందజేశామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండల్ రెడ్డి, బుచ్చయ్య, సాయి, నాగరాజు ,కనకయ్య, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

నేడు సాయి చందు సంతాప సభ



నవతెలంగాణ-దౌల్తాబాద్ : రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ సాయి చందు ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందె బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గురువారం స్థానిక ప్రెస్ క్లబ్లో సమావేశం నిర్వహించారు. శుక్రవారం దౌల్తాబాద్‌లోని బీఆర్ ఆర్ గార్డెన్లో నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమాన్ని కార్యకర్తలు భారీ సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక భరోసా



నవతెలంగాణ-రాయపోల్

పార్టీలు పండుగలు సంతోషంలోనే స్నేహితులందరూ కలిసిమెలసి ఉండడం కాదని, ఆపదలో ఉన్న వారికి తోచిన సహాయం చేసి ధైర్యాన్ని ఇవ్వడమే నిజమైన స్నేహమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్ 2000-2001 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు నిరూపించారు. రాయపోల్ మండల కేంద్రంలో ఇటీవల వారి స్నేహితుడు ఎలక్షన్ మృతి చెందాడు. ఎలక్షన్ కుటుంబానికి అండగా నిలవాలని స్నేహితులందరూ కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అంద జేశారు. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయపోల్ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు స్నేహితులందరూ ఒకే పాఠశాలలో కలిసిమెలిసి చదువుకొని విద్యార్థి జీవితాన్ని పరిపూర్ణం చేసుకున్నారు అనంతరం పై చదువులు చదువు వివిధ రంగాలలో రాణిస్తూ విద్యార్థులు అందరూ స్థిరపడిపోయారు.రాయపోల్ మండల కేంద్రానికి చెందిన కుమ్మరి ఎలక్షన్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చాలా రోజుల తర్వాత కోలుకుంటున్నా సమయంలో మళ్లీ అస్వస్థతకు గురై మరణించడం చాలా బాధాకరం. మా స్నేహితులలో ఒక మిత్రుడు దూరం కావడం వారి కుటుంబానికి పెద్దదిక్కు లేకుండా పోవడంతో విషాదకరంగా మారింది. స్నేహితుల అందరం కలిసి మా వంతు సహాయకంగా ఎలక్షన్ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 2000-2001 బ్యాచ్ రాయపోల్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పంచాయతీ కార్మికుల పరామర్శ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామ పంచాయతీ కార్మికుడు కనగండ్ల రామయ్య ఇటీవల ఆనారోగ్య కారణాలతో మృతి చెందాడు. గురువారం మండల గ్రామ పంచాయతీ కార్మికుల సంక్షేమ సంఘ సభ్యులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామ పంచాయతీ కార్మికులు తమవంతు సహయంగా బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యమందజేశారు. మండల గౌరవాధ్యక్షుడు బోనగిరి లక్ష్మన్ ,అధ్యక్షుడు అశోక్, ఉపాధ్యక్షుడు శివకుమార్,బాబు, రాములు, రాజు, వినోద్, మల్లేశం, తిరుపతి, బాబు, అజయ్, మల్లేశం, కరుణాకర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

గోల్డ్ స్టోన్ అకాడమీ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

- ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ కమిటీ డిమాండ్



నవతెలంగాణ ములుగు

గోల్డ్ స్టోన్ అకాడెమీ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ములుగు మండలం వంటిమామిడి గ్రామంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు నాచారం శేఖర్ మాట్లాడుతూ గోల్డ్ స్టోన్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు, ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి నడిపిస్తున్న ఈ స్కూల్ విద్యార్థులను, తల్లిదండ్రులని మోసం చేస్తూ వచ్చిందన్నారు, స్టేట్ సిలబస్ పర్మిషన్ తీసుకుని సిబియస్ సిలబస్ బోధిస్తున్నారన్నారు. పుస్తకాలు, డ్రెస్‌లు, షోస్ పేరుతో వ్యాపారం చేస్తున్నారన్నారు. స్కూల్ బిల్డింగ్ కూడా భవనం పూర్తిగా కాకున్నా తరగతులు నడుపుతున్నారని తెలిపారు. స్కూల్‌లో ఇంత దోపిడీ జరుగుతున్నా అధికారులు స్పందించక పోవడం సరికాదన్నారు. జీవో నంబర్ 91 ప్రకారం ప్రవేశ రుసుం రూ.500 వరకు మాత్రమే తీసుకోవాలన్నారు. గోల్డ్ స్టోన్ అకాడెమీ స్కూల్‌లో వేలకు వేల ఫీజు వసూలు చేస్తున్నారన్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తల్లిదండ్రులతో కలిసి ఆందోళన చేస్తామని డిమాండ్ చేశారు. ములుగు మండల అధ్యక్షులు తాడెం నరేష్ నాయకులు, సాయి, అరవింద్, రాజు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన గ్యాస్ ఏజెన్సీ



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో గల రత్నశ్రీ భారత్ గ్యాస్ ఏజెన్సీ అధినేత సంజయ్ గుప్తా స్వచ్ఛ పక్వాడ 2023 కార్యక్రమంలో భాగంగా గురువారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వచ్ఛ పక్వాడా కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటాలని సూచించారు . మొక్కలు ఉంటేనే ప్రకృతి బాగుంటుందని, భవిష్యత్ తరాలకు ప్రకృతిని కాపాడాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. మనిషికి జీవనాధారం మొక్కలు మాత్రమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజు, మహేష్,డ్రైవర్స్ టీమ్ తదితరులున్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన వడ్ల రవికుమార్(38) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. గురువారం తనతో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు అతని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.21 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు తోట గంగాధర్, పూర్వ విద్యార్థుల బొగ్గుట భాస్కర్ గుర్రాల రాంచంద్రం, కరెంటు సురేష్, గుర్రాల శ్రీను, జర్నలిస్టు శమ్మని కనకరాజు, గుర్రాల కుమార్, గుర్రాల కనకయ్య, కుంటకొమ్ము కనకయ్య, బబ్బూరి విజయ్ కుమార్, పెద్ద గిలక నర్సింలు , బొమ్మని దయాకర్, పూసరాజు, చంద్రారెడ్డి, బంకు బాల్ రెడ్డి, లింగని దయాకర్, పుట్ట అమర్, దయ్యాల కనకరాజు, తిగుల్ కనకరాజు, ఉపేందర్, ప్రసాద్, మైపాల్ గౌడ్, చంద్రశేఖర్, గ్రామస్తులు మల్లేశం, ఎర్ర బాగు రమేష్ గ్రామస్తులు తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి ఎంపీటీసీ రాజు పరామర్శ



నవతెలంగాణ-బెజ్జంకి: మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామానికి చెందిన కనగండ్ల రామయ్య(70) ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందాడు. గురువారం దాచారం ఎంపీటీసీ కొలిపాక రాజు బీజేపీ నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామ పంచాయతీ కార్మికుడిగా రామయ్య 30 ఏండ్లు గ్రామానికి సేలందించాడని, ఆయన సేవలు మరువలేనివని ఎంపీటీసీ కొనియాడారు. బాధిత కుటుంబానికి తనవంతు సహాయంగా కొలిపాక రాజు 50 కిలోల బియ్యమందజేశారు.

చికిత్స పొందుతూ కార్మికురాలి మృతి



నవతెలంగాణ-దౌల్తాబాద్: చికిత్స పొందుతూ మున్సిపల్ కార్మికురాలు మృతి సంఘటన గాంధీ ఆసుపత్రిలో చోటుచేసుకుంది కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన నీరుడి అనసూయ(47) కడుపులో గడ్డలు కావడంతో గాంధీ ఆసుపత్రిలో బుధవారం శస్త్ర చికిత్స చేశారు. గురువారం తెల్లవారుజామున ఆసుపత్రిలో వైద్యం వికటించి ఆమె మృతి చెందారు. మృతురాలి భర్త పక్షవాతంతో మంచానికి పరిమితమయ్యాడు. పెళ్లీడుకు వచ్చిన కూతురు అనసూయ కష్టం మీదే ఆధారపడి ఉంది. స్వగ్రుహమైన తిరుమలాపూర్ గ్రామంలో గురువారం అంత్యక్రియలు నిర్వహించారు.



ప్రజల సమస్యలను గాలికొదిలేసిన పాలకవర్గం

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజా సమస్యలను పరిష్కరించకుండా పాలకవర్గం గాలికి వదిలేసిందని సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి ఎం.యాదగిరి ఆరోపించారు. సంగారెడ్డి పట్నంలోని భగత్‌సింగ్ నగర్, ఎల్బీనగర్ కాలనీలో గురువారం ఆయన పర్య టించి మాట్లాడారు. గత వారం రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో భగత్‌సింగ్ నగర్, ఎల్బీనగర్‌లో రోడ్లు సరిగా లేక ఇండ్లలోకి వర్షపు నీళ్ళు వస్తున్నాయని.. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రేడ్‌వన్ మున్సి పాలిటీ అయిన సంగారెడ్డి పట్టణం సమస్యలతో కొట్టుమి ట్టాడుతున్నా.. పాలకవర్గం పట్టించుకోవడం లేదన్నారు. పట్టణ ప్రగతిలో అనేక పనులు చేశామని పాలకవర్గం చెప్పుకుంటున్నా.. ఎక్కడి వేసిన గొంగళి అక్కడే ఉన్నదన్నారు. పట్టణ ప్రగతి పేరు మీద డబ్బులు దండుకోవడం తప్ప ప్రజా సమస్యలను మాత్రం పరిష్కరించడం లేదన్నారు. బోరు మోటార్లు కరాబ్ అయి నెల రోజులవుతున్నా.. మరమ్మతులు చేయించకపోవడం సరికాదన్నారు. వెంటనే పాలకవర్గం స్పందించి సమస్యలను పరిష్కరించాలని.. లేని పక్షంలో పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయాన్ని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, రాజు, మహేష్ మల్లేష్, రజిత, నర్సింలు యాదగిరి, మానేయ, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న ఉపాధ్యాయ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని మెటల్‌కుంట ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) మండల శాఖ ఆధ్వర్యంలో గురు వారం రెండోరోజు ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కొనసాగింది. ఈ సందర్భంగా తపస్ సంఘం నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సభ్యత్వం తీసుకోవాలని.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఈ సంఘం కృషి చేస్తుందన్నారు. ఆ సంఘం మండలాధ్యక్షు లుశేఖర్, విజయ్‌కుమార్, తుకారం, బాలకృష్ణ, రాజునాయక్ తదితరులున్నారు.



వనంపల్లిలో వైభవంగా బోనాల ఊరేగింపు

నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని వనంపల్లి గ్రామంలో గురువారం బోనాల ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తమ తమ ఇళ్లల్లో మహిళలు బోనాలను చూడముచ్చటగా అలంకరించి సిద్ధం చేశారు. అనంతరం భాజా భజంత్రీలతో సామూహికంగా గ్రామ పెద్దల సమక్షంలో మహిళలు బోనాలను ఎత్తి పురవీధుల గుండా ఊరేగించి గ్రామదేవతల ఆలయాల వరకు చేరుకున్నారు. గ్రామంలోని పోచమ్మ, దుర్గమ్మ,ఊరడమ్మ తదితర దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి బోనాలను సమర్పించారు. ప్రతి సంవత్సరం వనంపల్లి గ్రామంలో ఆషాడ మాసంలో భక్తిశ్రద్ధలతో బోనాల కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈసారి కూడా ఆలయ కమిటీల సభ్యులు,గ్రామ పెద్దలు సంఘటితంతో ఆలయాలను ముస్తాబు చేసి బోనాల కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పనంపల్లి సర్పంచ్ చిన్న సంగయ్య,మాజీ సర్పంచులు పార్వతమ్మ, యాదయ్య, ఇస్మాయిల్, ఉప సర్పంచ్ మారుతి, వార్డు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై అవగాహనా సదస్సు



నవతెలంగాణ-సంగారెడ్డి

దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణపై సంగారెడ్డి మున్సిపాలిటీ సిబ్బందికి గురువారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో కమిషనర్ సుజాత అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి మలేరియా అధికారి డాక్టర్ కే.భాస్కర్ హాజరై మాట్లాడారు. వర్షాకాలంలో వ్యాధులు ఎక్కువగా ప్రబల్లే అవకాశం ఉన్నదన్నారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు మలేరియా, ఫైలేరియా డెంగ్యూ చికెన్ గునియా మెదడు వ్యాపు, కాలా అజూర్ వంటి వ్యాపిస్తాయన్నారు. ముఖ్యంగా ఈ వానాకాలంలో ఎక్కువగా డెంగ్యూ వ్యాధి ప్రబల్లే అవకాశం ఉంద న్నారు. ఈ డెంగ్యూ వ్యాధి ఏడోస్ అనే దోమ ద్వారా వ్యాప్తి చెందుతు ందన్నారు. దోమలు పెరగకుండా ఉండాలంటే పరిసరాల ఇల్లు ఇంటి పరిసరాల్లో నీళ్లు నిలవకుండా చూసుకోవాలని సూచించారు. నీరు నిలిచిపోతే దోమలు వృద్ధి చెందుతాయన్నారు. ప్రతీ శుక్రవారం డ్రైడే పాటించాలని కోరారు. మున్సిపాల్టీ సిబ్బంది వైద్య ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్ సుజాత మాట్లాడుతూ.. సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో పారిశుద్ధ కార్మికుల, జవాన్లు వీధుల్లో మురికివాడాల్లో దోమల నివారణ చర్లపై అవగాహన కల్పించాలన్నారు. దోమల నివారణ కొరకు ఫాగింగ్ చేపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీరాం సుధాకర్, సాయి, ప్రసాద్, శ్రీకాంత్, మున్సిపాలిటీ మున్సిపాలిటీ సిబ్బంది యూపీహెచ్‌సీ, డాక్టర్ శశికర్, డాక్టర్ మనోహర్ సూపర్వైజర్ కరుణ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంతోనే వ్యాధులు దూరం

నవతెలంగాణ-జహీరాబాద్

పారిశుధ్యంతోనే రోగాలను నిర్మూలించవచ్చని అల్గోల్ సర్పంచ్ జ్యోతి మోహన్ అన్నారు. ప్రభుత్వ కళాజాత నిర్వాహకులు ఆముదాల సునీల్ ఆధ్వర్యంలో గురువారం గ్రామంలో కళాజాత నిర్వహించారు. ప్రతి ఒక్కరూ మంచి ఆరోగ్యాన్ని సంపాదించాలని, చిన్న నిర్లక్ష్యంతో అనారోగ్యం పాలై ఆర్థికంగా ఇబ్బందులు పడొద్దని పాటల ద్వారా వివరించారు. అదే విధంగా వర్షాకాలం మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఈ కాలంలో సీసనల్ వ్యాధులైన టైఫాంయిడ్, డెంగ్యూ, మలేరియ వంటి విషజ్వరాలు వచ్చే అవకాశం ఉంది కాబట్టి గోరు వెచ్చని నీళ్ళు తాగాలని పాటా మాటల ద్వారా ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో



కళాకారులు ఆయిధాల సునీల్, డప్పు రమేష్, భామిని నవీన్, ఎస్ మల్లేష్, గౌని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీ రమేష్‌కు అభినందనలు



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని మంగంపేటలో నల్లపోచమ్మ, ఎల్లమ్మ ఆలయాల ప్రాంగణాల్లో రూ.80వేలను వెచ్చించి వైస్ ఎంపీపీ రమేష్ సీసీ కాంక్రీట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ అన్నారు. కాగా ఈ సీసీకాంక్రీట్‌ను భక్తుల సౌకర్యార్థం గురువారం ప్రారంభించడం ఆనందంగా ఉన్నదన్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి.. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలంటూ ఆకాంక్షించారు. కాగా వైస్ ఎంపీపీకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఎంపీపీ రవీందర్ గౌడ్ బృందం ఊట్ల బోనాల జాతరలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల పరిషత్ ఉపాధ్యక్షులు గంగు, లక్ష్మీపతి గూడెం ఉపసర్పంచ్ మామిడిపల్లి అశోక్, మాజీ సర్పంచ్ జయప్రకాష్, నాయకులు సార నరేందర్, శ్రీకాంత్, సత్యనారాయణ, పట్నం శ్రీనివాస్, సంతోష్, యనగండ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-కల్హేర్

మండల కేంద్రమైన కల్హేర్‌లోని సబ్ స్టేషన్ ఎదుట జెడ్పీటీసీ నరసింహారెడ్డి, ఆత్మ చైర్మెన్ రామ్ సింగ్ ఆధ్వర్యంలోటీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులకు మూడు గంటల కరెంటు చాలు అంటూ రేవంత్‌రెడ్డి విజ్ఞత లేని మాటలు మాట్లాడుతన్నాడని ఆరోపించారు. తెలంగాణ రైతాంగానికి వెంటనే రేవంత్‌రెడ్డి క్షమాపణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ లక్ష్మి బాలయ్య, ఎంపీటీసీ సంగప్ప, కృష్ణాపూర్ సర్పంచ్ కిష్టారెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, మండల కో ఆప్షన్స్ సభ్యులు గని, ఎంపీపీ తనయులు జలంధర్, పిఎసిఎస్ చైర్మన్ సంగారెడ్డి ,వైస్ చైర్మన్ డి.సాయిబాబాగౌడ్, రైతుబంధు అధ్యక్షులు దుర్గారెడ్డి ,మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎన్.యాకోబు, రైతులు



మునిపల్లి : మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద ఆలాగే మండలంలోని ఆయా సబ్ స్టేషన్ల వద్ద టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఉరితీశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు విజయకుమార్ మాట్లాడుతూ.. దేశానికి అన్నం పెట్టేలా తెలంగాణ రైతులు ఎదగాలని 24 గంటల ఉచిత విద్యుత్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణలో పచ్చదనం చూసి రేవంత్‌రెడ్డి ఓర్వలేకపోతున్నాడని విమర్శించారు.ఈ నిరసన కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మంతూరి శశి కుమార్ మునిపల్లి సర్పంచ్ రమేష్, మునిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సింలు, ఇబ్రహీంపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు నాగన్న, ఆయా సబ్ స్టేషన్లల వద్ద ఆయా గ్రామాల సర్పంచులు నయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



అవర్ ఫుడ్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-జహీరాబాద్

అవర్ ఫుడ్ పరిశ్రమ యాజమాన్యం సుమారు ఏడాది నుంచి కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేస్తున్నదని.. వెంటనే సదరు పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని మొగుడంపల్లి ఆశప్ప డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత సంవత్సరం ఆగస్టు నుంచి ఇప్పుటి వరకు జీతాలు ఇవ్వకుండా పరిశ్రమ యజమాన్యం తప్పించుకొని తిరుగుతున్నదని ఆరోపించారు. దీంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లేబర్ కమిషన్ ఆఫీస్‌కు వెళ్లి పలుమార్లు ఈ పరిస్థితి గురించి వివరించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. వారి సమస్యను తక్షణమే పరిష్కరించాలని లేని యెడల లేబర్ ఆఫీస్ ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అవర్ ఫుడ్ పరిశ్రమ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



సీసీరోడ్లతో పంచాయతీల అభివృద్ధి

నవతెలంగాణ-న్యాల్‌కల్

సీసీ రోడ్లతో పంచాయతీలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, డప్పూర్ సర్పంచ్ రవివకుమార్ అన్నారు. గ్రామ పంచాయతీలో గురువారం రూ.40 లక్షల నిధులతో సీసీరోడ్డు పనులకు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్‌తో కలిసి టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అశోక్, వార్డ్ మెంబర్స్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



విద్యార్థులలో పఠన శక్తిని పెంపొందించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

విద్యార్థులలో పఠన శక్తిని పెంపొందించడానికి పాఠశాల గ్రంథాలయం తోడ్పడుతుందని, ప్రతి పాఠశాలలో గ్రంథాలయాలను వినియోగించుకోవాలని ఏఎమ్ఓ అనురాధ సూచించారు. విద్యార్థులలో పఠన నైపుణ్యాలను పెంపొందించుటకు రూమ్ టు రీడ్ సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఎంలకు, పాయింట్ టీచర్లకు సైన్స్ కేంద్రం సంగారెడ్డి జిల్లా మూడు రోజులు శిక్షణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ప్రతి పాఠశాలలో విదిగా విద్యార్థులు గ్రంథాలయం పుస్తకం పఠనం చేయడానికి , ప్రభుత్వం చేపట్టిన పఠణోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజు పుస్తక పఠనం విద్యార్థులచే చేయించాలని సూచించారు. విద్యార్థులలో చదవడం, అర్థం చేసుకోవడం, రాయడం వంటి నైపుణ్యాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో రూమ్ టు రీడ్ సంస్థ ప్రతినిధులు తేజస్విని, గీత, ప్రభు, ప్రేమ్ కుమార్, 33 పాఠశాల హెచ్ఎం లు, టీచర్లు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్

నవతెలంగాణ-సిద్దిపేట్ కలెక్టరేట్



సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో సమావేశ మందిరం దగ్గరలో ఓటరు అవగాహన శిబిరాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ కార్యాలయంకు వచ్చే ప్రతి ఒక్కరికి ఈవీఎంపై అవగాహన కల్పించాలి. ఈవీఎం, వీవీ ప్యాడ్ పనితీరు, ఎలా ఓటు వేయాలి, ఓటు వేసిన అనంతరం కనిపించే దృశ్యాలేమిటనే అంశాలపై అవగాహన కల్పించేందుకు శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. ఓటర్లకు ఎలాంటి అనుమానాలు ఉన్నా అవగాహన కేంద్రంలోని అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకోవాలని సూచించారు. సందర్శించిన ప్రతి ఒక్కరి వివరాలను రికార్డులో పొందుపర్చాలని సంబంధిత అధికారులకు తెలిపారు.

16న ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్

నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ రాష్ట్ర బీసీ స్టడీ సర్కిల్ ఉస్మానియా యూనివర్సిటీ సెంటర్ (ఓయూ క్యాంపస్)లో యుపీఎస్ సీ సివిల్ సర్వీసెస్‌కు లాంగ్ టర్మ్ (ప్రిలిమ్స్ మెయిన్స్) ఉచిత శిక్షణా కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి 16న ఉదయం 9 గంటలకు ఆన్ లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ఉంటుందని సిద్దిపేట బీసీ స్టడీ డైరెక్టర్ డాక్టర్.పి. కృష్ణ దయాసాగర్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ వెబ్‌సైట్ ద్వారా హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని, పూర్తి సమాచారం కోసం 040-27077929, 7780359322 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-బెజ్జంకి

వ్యవసాయ రంగా నికి ఉచిత విద్యుత్ సరఫరాపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వాఖ్యలను నిరసిస్తూ గురువారం బీఆర్ఎస్ నాయకులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల కేంద్రంలోని విద్యుత్ కేంద్రం వద్ద .మండలంలోని అయా గ్రామాల బీఆర్ఎస్ అనుబంధ కమిటీల నాయకులు హాజరయ్యారు.

పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ - సిద్దిపేట: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితంపైన అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సిద్దిపేట నియోజకవర్గం కో ఆర్డినేటర్ దాసరి పవన్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధారం రాజలింగం, దామోదర్ రెడ్డి పిలుపుమేరకు జనసేన నాయకులతో కలసి వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండిపల్లి కృష్ణ గౌడ్, బండిపల్లి భానుచందర్ గౌడ్, నరేష్, ప్రశాంత్, పండుగు రాజు, కానపురం సాయి కుమార్, అన్వార్, కనకరాజు, కృష్ణ పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుడు కనకయ్య మృతి

నవతెలంగాణ- గజ్వేల్



తెలంగాణ ఉద్యమకారుడు కనకయ్య(35) గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. గజ్వేల్ మండలం ధర్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కనకయ్య 2001 నుండి టిఆర్ఎస్ పార్టీలో ఉంటూ ఉద్యమాన్ని ఉధృతం చేశారు. వీఆర్ఏ ఉద్యోగం పక్కనపెట్టి ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ధర్మారెడ్డిపల్లి గ్రామంలో ఎవరూ ముందుకు రాలేరు. కనకయ్య గులాబీ జెండా పట్టుకుని రాష్ట్రాన్ని సాధించే వరకు కేసీఆర్‌లో ఉంటామని ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత మాజీ కౌన్సిలర్, దివంగత వంటేరు నారాయణరెడ్డికి నమ్మిన బంటుగా ఉంటూ ఉద్యమంలో ఆయన వెంటనే తిరిగారు. ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-తొగుట

రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని పిఏసీఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణా రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో కాన్గల్ పిఏసీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023 సంవత్సరంలో గడిచిన రబీ సీజన్‌లో పిఏసీఎస్ ద్వారా 5 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 1235 మంది రైతుల నుంచి 48 వేల 342.4 ధాన్యం కొనుగోలు చేశామన్నారు. .రూ. 9 కోట్ల 56 లక్షలు రైతుల బ్యాంకు ఖాతాలలో వేశామని తెలిపారు..ఈ ఖరీఫ్ జూన్, జులై మాసంలో 1530 కోరమండల్,2840 యూరియా సంచులు రైతులు కొనుగోలు చేశారని అన్నా రు.ప్రస్తుతం రూ.25 లక్షల పంట రుణాలు రైతులకు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రైతులు వర్షకాలం నాట్లు ముందుగా వేసుకోవాలని సూచించారు. ఇలా పంటలు సాగు చేయడం వలన యాసంగి నాట్లు తొందర వేయడానికి సమయం అనుకులంగా ఉంటుందని చెప్పారు. దీని ద్వారా వడగండ్ల వర్షాల బారి నుంచి రైతులు గురికాకుండా ఉండటానికి దోహదపడుతుందన్నారు. అలాగె యూరియా, 20-20 ఎరువులు తొగుట సంఘంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మెన్ కుర్మ యాదగిరి, డైరెక్టర్లు అల్వాల



కృష్ణాగౌడ్, ఎర్రన్నగారి శ్రీనివాస్ రెడ్డి, పడీదం శ్రీని వాస్ రెడ్డి, లంబాడి కీష్టు, ఎన్నం మహిపాల్ రెడ్డి, చేప్యాల నారాయణ రెడ్డి,జీడిపల్లి అంజయ్య, లింగాల నర్సవ్వ,సిబ్బంది సి ఈఓ గంగారెడ్డి,చంద్ర శేఖర్,పెంటయ్య,హు స్సేన్,శంకర్ పాల్గొన్నారు.

కార్యకర్తకు ఆపదొస్తే అండగా ఉంటా

- బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-దౌల్తాబాద్: పట్టణ కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రెడ్డి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ జిల్లా కేంద్రమైన సిద్దిపేట న్యూరో హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకొని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్ గురువారం సిద్దిపేటలో శ్రీనివాస్‌ను పరామర్శించి కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి శ్రీనివాస్ ఉద్యమ కాలంలో చురుకుగా పని చేశాడని గుర్తు చేశారు. ప్రైవేట్ వైద్యం తీసుకుంటున్న శ్రీనివాస్ వైద్యం నిమిత్తం ఖర్చు చేసిన బిల్లులకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం అందేవిధంగా సహకరిస్తానని ఆయన పేర్కొన్నారు. వారి వెంట ఉమ్మడి దౌల్తాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు



కుమారుడు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇప్ప దయాకర్, దౌల్తాబాద్ పట్టణ అధ్యక్షులు ఉమ్మడి నర్సింహ రెడ్డి, ఉప్పరిపల్లి గ్రామ కళాలి సర్పంచ్ చిత్తారిగౌడ్, నాయకులు పులుగారి ఆంజనేయులు గౌడ్‌లు ఉన్నారు.

ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నంగునూరు

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో చేపట్టిన ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని మహిళలందరు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని నర్మెట గ్రామంలో మంత్రి హరీష్ రావు ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని సర్పంచ్ అజీజ్ తో కలసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాలలో ఒంటరి స్త్రీలు, వితంతువులు, పేద మహిళలు ఇతరులపై ఆధారపడకుండా కుట్టు నేర్చుకొని తమ కాళ్ళపై తమరు నిలబడాలన్నదే మంత్రి హరీశ్ రావు సంకల్పమన్నారు. మొదటి బ్యాచ్ లో 50 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మండలంలో నర్మెట, పాలమాకుల, నంగునూరు, గట్ల మాల్యాల గ్రామాల్లో కుట్టు శిక్షణను ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఇదే తరహాలో ప్రతి గ్రామంలో కుట్టి శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ కాలంలో మహిళలకు ఉచితంగా మధ్యాహ్న భోజనం పెట్టడం జరుగుతుందన్నారు. మహిళలు ఉదయం 10 గంటల నుండి 5 గంటల వరకు కుట్టు శిక్షణ కేంద్రంలోని ఉండి మంచిగా నేర్చుకోవాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో రైతు బంధు మండల కోఆర్డినేటర్ బద్దిపడ కృష్ణారెడ్డి, సోసైటి చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి, ఎంపీటీసీ బాబు, రైతుబంధు గ్రామ కో ఆర్డినేటర్ పద్మా రెడ్డి, ఐకేపీ సీసీ లింగం, నాయకులు కూతురు రాజిరెడ్డి, పుప్పాల నారాయణ, రవీందర్ రెడ్డి, మహిళలు భాగ్యలక్ష్మి, మౌనిక, శైలజ, రేణుక పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన పంచాయతీ కార్మికులు



నవతెలంగాణ -కొండపాక

కొండపాక ఐఓసి భవన నిర్మాణ పనులను గురువారం పరిశీలించడానికి వచ్చిన జిల్లా కలెక్టర్ ప్రశాంత జీవన్ పాటిల్‌ను సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులు కలిసి తమ సమస్యలను విన్నవించారు. కలెక్టర్ భవన నిర్మాణ పనులు చూస్తుండగా కార్మికులు వచ్చి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వం సానుకూలంగానే ఉందని, సమ్మె చేస్తే ఎలా అని ప్రశ్నించారు.

మంత్రి సహకారంతో కనకయ్య కుటుంబాన్ని ఆదుకుంటాం

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

నవతెలంగాణ - గజ్వేల్



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాలతో మంత్రి హరీ ష్ రావు కృషితో బీఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కనకయ్య కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గురువారం గజ్వేల్ మండలం దర్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కసమోల్ల కనకయ్య గురువారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకుపోయినట్లు తెలిపారు. కుటుంబానికి తక్షణ సాయం కింద రూ.25 వేలు అందజేశామని తెలిపారు. పార్టీ తరపున ఆయన కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, జెడ్పిటిసి పంగమల్లేశం, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశం గౌడ్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, కొండపోచమ్మ డైరెక్టర్ సంతోష్, సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య నేత, గజ్వేల్ మున్సిపల్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నేతి సంతోష్ తదితరులు కనకయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, నాయకులు మాధవ రెడ్డి, గలేంక శ్రీను, పోషయ్య ఉన్నారు.

ఖమ్మంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి



నవతెలంగాణ- గజ్వేల్

ఖమ్మం జిల్లాలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం బంద్ చేయకుండా విద్యార్థి సంఘాల నాయకులుపై దాడికి దిగడం హేయమైన చర్య అని ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు శేఖర్ అన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ గురువారం గజ్వేల్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడి చేసిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంతో పాటు ఇతర ప్రవేట్ వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆ స్కూల్ గుర్తింపును కూడా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ములుగు మండల అధ్యక్షులు తాడేం నరేష్ నాయకులు సాయి, రాజు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

మాలల మహాధర్నాను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-బెజ్జంకి



ఈ నెల 14న జాతీయ మాల మహానాడు అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన మాలల మహాధర్నాను విజయవంతం చేయాలని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాసూరి మల్లికార్జున్ గురువారం పిలుపునిచ్చారు. ఉపాధి లేని మాలలకు దళితబంధు, గృహలక్ష్మి పథకంలో సమన్యాయం, హైదరబాద్, రంగారెడ్డి జిల్లాల చుట్టూ అన్యక్రాంతమైన దళితుల భూములతో పాటు దళితుల అన్ని రకాల భూములను యథావిధిగా తిరిగి అందజేయాలన్నారు. మాలల రాజకీయ, సామాజిక ఆర్థిక, సాంస్కృతిక రంగాలతో పాటు ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేసి హైదరాబాద్ నడిబోడ్డున మాలల భవనానికి ఐదేకరాల భూమిని కేటాయించాలనే డిమాండ్లతో తలపెట్టిన మాల మహానాడు మహాధర్నాకు మాలలు, యువత, మేథావులు పెద్ద సంఖ్యలో హజరై విజయవంతం చేయాలని రాసూరి మల్లికార్జున్ విజ్ఞప్తి చేశారు.

పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేత

నవతెలంగాణ- నంగునూరు



పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను రాజగోపాల్ పేట పోలీసులు సిఈఐఆర్ యాప్ ద్వారా గుర్తించి బాధితుడికి అందజేశారు. రాజగోపాల్ పేట ఎస్ఐ రాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. కొండంరాజుపల్లి గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన నిషాని సాయినాథ్ కి చెందిన మొబైల్ ఫోన్ కొండంరాజుపల్లి నుండి సిద్దిపేటకు వెళుతుండగా మార్గమధ్యంలో రాంపూర్ ఎక్స్ రోడ్ వద్ద గత నెల క్రితం బైక్ పై వెళ్తుండగా తన మొబైల్ ఫోన్ వివో 21 పోగొట్టుకొన్నాడు. దీంతో అతను రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. సిఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ యాప్ లో సెల్ ఫోన్ వివరాలు నమోదు చేసి బ్లాక్ చేశారు. సెల్ ఫోన్ వినియోగిస్తున్న అతని ఫోన్ నెంబర్ వివరాలు పోలీసులకు తెలియడంతో వెంటనే అతడిని గుర్తించి అతని వద్ద నుంచి సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుడిని రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ కి పిలిపించి ఎస్ఐ రాజు సెల్ ఫోనును అందజేశారు.

నవతెలంగాణ

కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా గోవర్ధన్



నవతెలంగాణ - నార్సింగి

కాంగ్రెస్ పార్టీ నార్సింగి మండల అధ్యక్షుడి నియామకంలో మొదట జంగర్ల గోవర్ధన్‌ను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసి, గంటల వ్యవధిలో ఆకుల శ్రీనివాస్ గౌడ్‌ను నియమించారు. ఇప్పుడు జంగర్ల గోవర్ధన్‌ను ఏకంగా మెదక్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షునిగా నియమిస్తు నాగరిగారి ప్రీతం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నార్సింగి పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గోవర్ధన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా నియమించి నందుకు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మాణిక్ రావు ఠాకూర్, రాష్ట్ర మాజీ ఉప ముఖ్యంత్రి దామోదర్ రాజనర్సింహ, సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గా రెడ్డి, మాజీ మంత్రి గీతా రెడ్డి, పిసిసి నేతలు సుప్రభాత రావు, మ్యాడం బాలకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, హఫీజుద్దిన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. దళితుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ హయాంలో లోనే దళితులకు అసైన్డ్ భూములు పంపకం జరిగిందని, దళితులకు రిజర్వేషన్లతో పాటు విద్యా ఉద్యోగ రంగాల్లో అత్యుత్తమ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని ఆయన అన్నారు. తాను జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తీవ్రంగా కృషి చేస్తానని అందరినీ కలుపుకుని ముందుకు సాగుతానని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మెదక్ జిల్లాలో భారీ మెజార్టీకి కృషి చేస్తానని జంగర్ల గోవర్ధన్ ఈ సందర్భంగా తెలిపారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన కత్తి కార్తీక



నవతెలంగాణ-నార్సింగి


తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ నార్సింగి మండలంలో మృతి చెందిన వారి కుటుంబాలను కలిసి పరామర్శించారు. నార్సింగి మండల కేంద్రానికి చెందిన మన్నె శివ (28) గుండె పోటుతో, దాయం మల్లేశం (72), దండెం సత్తయ్య (68) నర్సంపల్లి గ్రామానికి చెందిన బోయిని శ్రీనివాసులు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ మృతుల కుటుంబాలకు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. మృతుల కుటుంబాలకు తాను, కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని హామీనిచ్చారు. ఈ సందర్భంగా కార్తీకతో పాటు టీపీసీసీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్నాల్ శ్రీనివాస్ రావు, సిద్ధిపేట జిల్లా సేవాదళ్ కార్యదర్శి మిద్దె భూపాల్ గౌడ్, నార్సింగి మండల పార్టీ నాయకులు కుమ్మరి రవీందర్, భీమగారి కిషన్, అశోక్ గౌడ్, ఎల్లం, బిక్షపతి, శంకర్, మైనారిటీ నాయకులు ఖలీల్, జహీర్, కబీర్, ఆసిఫ్, మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలిక ఆర్టిఏ ఆఫీసును రామాయంపేటలో ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ - నిజాంపేట

మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా ఉండాలంటే రామాయంపేటలో తాత్కాలిక ఆర్టిఏ ఆఫీసును ఏర్పాటు చేయాలని నిజాంపేట మండల మాల మహానాడు అధ్యక్షుడు బండారు చంద్రయ్య కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండి ఉన్న వాహనాలు నడిపే వ్యక్తులకు ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు ఇస్తున్నందున రామాయంపేటలో తాత్కాలిక ఆర్టిఏ ఆఫీసును ఏర్పాటు చేసే ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. నిజాంపేట మండలం నుంచి మెదక్ జిల్లా కేంద్రానికి దాదాపు 40 కిలోమీటర్ల వరకు ఉంటుందని రామాయంపేటలో ఏర్పాటు చేసినట్లయితే 15 కిలోమీటర్లు ఉంటుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ తీసుకునే వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉంటుందన్నారు.

సీఎంఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ



నవతెలంగాణ - చేగుంట

పేద ప్రజలను ముఖ్య మంత్రి కేసీఆర్ ఆరోగ్యప రంగా సీఎంఆర్‌ఎఫ్ ద్వార ఆదుకుం టున్నారని సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు లు అన్నారు.చేగుంట మండలం చందాయి పేట గ్రామంలో గురువారం మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు మేరకు గ్రామానికి చెందిన ఆనందాస్ మహేష్ కుమారుడు సాత్విక్‌కు రూ, 60,000 వేల చెక్కును గ్రామ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజులు నేరుగా అందజేశారు. మా గ్రామానికి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆపత్కాలంలో ఆదుకుంటున్నారని, వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంతోష్ , ఎర్ర కృష్ణయ్య, అవుబోతుఎల్లం,తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగా శ్రీ చైతన్య ఫోర్త్ బ్రాంచ్ సీజ్





నవ తెలంగాణ - సిద్దిపేట

అనుమతులు లేకుండా నడిపిస్తున్న శ్రీచైతన్య విద్యా సంస్థపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్కూల్ గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ అరవింద్ మాట్లాడుతూ పర్మిషన్ లేకున్నా శ్రీ చైతన్య పేరుతో లక్షలలో ఫీజులు వసూలు చేస్తున్నా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఎంఈఓకు విషయం తెలుపగా ఆయన వచ్చి పాఠశాలను సీజ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజీవ్ కుమార్, సహాయకార్యదర్శి చెప్యాల సంతోష్, ఎస్ఎఫ్ఐ నాయకులు హరీష్, అక్షయ్, భాను, రఘు, సంతోష్ పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే ఉద్యోగాల భర్తీ



నవతెలంగాణ-చేగుంట : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉద్యోగాలను భర్తీ చేస్తామని, విద్యార్థు లకు కూడా మంచి భవిష్యత్తు అందిస్తామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ పేర్కొన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ, మహిళా ఆడపడుచులకు గ్యాస్ రూ.500లకు ఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప ఈ పది సంవత్సరాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, గ్రామ ప్రజలు తెలుసుకోవాలన్నారు. ప్రజలందరూ ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

బీఆర్ఎస్ పార్టీ నాయకులు బడికోలు ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్





గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కార్పొరేట్ ఆసుపత్రులు చేపడుతున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు బడికోలు ప్రభాకర్ రెడ్డి సూచించారు. గురువారం జి.యం.అర్ వరలక్ష్మి ఫౌండేషన్,సీ.యం.ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మనోహరబాద్ మండల పరిధిలో గల పోతరాం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇంచార్జ్ సర్పంచ్ వీరేశ్, బి.అర్.ఎస్ విలేజ్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ, ఎంపిడిఓ యాదగిరి రెడ్డి, గ్రామ కార్యదర్శి రాజిత, పాఠశాల హెడ్మాస్టర్ రాజేంద్ర ప్రసాద్, ఇంచార్జ్ టీచర్ రజిత రెడ్డి, జి.యం.అర్ ప్రతినిధులు ముఖ్య అతిధులుగా విచ్చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ మాట్లడుతూ నిరుపేదల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేలా నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సి.యం.అర్ హాస్పిటల్ ఛైర్మెన్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చిన వారికి పరీక్షలు జరిపి ఉచితంగా మెరుగైన చికిత్స అందించడం జరుగుతుందన్నారు. సి.యం.అర్ హాస్పిటల్ సిబ్బంది దుర్గాప్రసాద్ రెడ్డి, మధు, ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్ , డాక్టర్ రియాజ్, అశోక్ అధ్వర్యంలో రోగులకు బి. పి. , షుగర్, సాధారణ పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జి.యం.అర్ ప్రతినిధులు ప్రవీణ్ కుమార్, సతీష్ కుమార్ పట్నాయక్, రక్ష సెక్యూరిటీ ఇంచార్జ్ వెంకటపతిరాజు, సీ.యం.ఆర్ హాస్పిటల్ పిఆర్ఓ ప్రసాద్ రెడ్డి, కోఆర్డినేటర్ మధు యాదవ్, రాజ్ నారాయణ, ఫౌండేషన్ ప్రోగ్రామ్ ఎక్జిక్యూటివ్ శ్రీనివాస్, వాలంటీర్ పోచాలు , గ్రామ యువత మరియు ప్రజలు పాల్గొన్నారు.

రేవంత్ వ్యాఖ్యలతో రైతులపై ఉన్న ప్రేమ అర్థమవుతుంది

మనోహరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



రాష్ట్రంలో ముఖ్యమంత్రి చేపడుతున్న రైతు సంక్షేమ పథకాలను జీర్ణించుకోలేకనే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి రైతుకు ఇస్తున్న ఉచిత విద్యుత్ ఇవ్వకూడదని మాట్లాడడంతో ఆ పార్టీకి రైతులపై ఉన్న ప్రేమ అర్థమవుతుందని మనోహరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్, మండల వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం మనోహరాబాద్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమంతో బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి ఓర్వలేకే రేవంత్‌రెడ్డి సంక్షేమ పథకాలపై విషం కక్కుతున్నట్టు పేర్కొన్నారు. ఒక వైపు దేశంలో ఎక్కడా లేని విదంగా రైతు సంక్షేమాలతో రైతులను ఆదుకుంటున్నాడని రైతు బంధు, రైతు భీమా, 24 గంటల ఉచిత విద్యుత్‌లాంటి పథకాలతో ఆదుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్కిబండ సర్పంచ్ పూల అర్జున్, నాయకులు బాలు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రభుగౌడ్



నవ తెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో నూతన పాలకవర్గ సభ్యులతో కలిసి చింతా ప్రభాకర్ సమక్షంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతలు చేపట్టారు. ప్రభుగౌడ్‌కు బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు. చింత ప్రభాకర్ పూలబొకే అందజేసి శాలువాలతో సత్కరించి అభినందించారు. నమ్మకంతో తనకు అప్పజెప్పిన బాధ్యతలకు పూర్తి స్థాయిలో న్యాయం చేస్తానని ప్రభూ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నరహరి రెడ్డి , సి డి సి ఛైర్మెన్ కసాల బుచ్చి రెడ్డి, విజేదర్ రెడ్డి ,నాగరాజ్ గౌడ్, విష్ణువర్ధన్, నర్సింలు , జలెందార్, ప్రభూ గౌడ్, లక్ష్మణ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

గోల్డ్ స్టోన్ స్కూల్‌కు సీబీఎస్ఈ పర్మిషన్ లేదు



నవతెలంగాణ ములుగు

ఈ నెల 13న నవతెలంగాణ దినపత్రికలో 'అనుమతి స్టేట్.. చెప్పేది సీబీఎస్సీ' అనే శీర్షికతో వచ్చిన కథనానికి మండల విద్యాధికారి ఉదయ భాస్కర్ రెడ్డి స్పందించారు. వెంటనే గోల్డ్ స్టోన్ స్కూల్ యాజమాన్యానికి నోటీసు జారీ చేశారు. తమ స్కూల్‌కు సీబీఎస్సీకి పర్మిషన్ లేదని, కేవలం స్టేట్ పర్మిషన్ మాత్రమే ఉందని గోల్డ్ స్టోన్ స్కూల్ కరస్పాండెంట్ బల్వంత్ సింగ్ అంగీకరించారు. ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు నాచారం శేఖర్ స్పందించి స్కూల్‌లో ధర్నా నిర్వహించారు. గోల్డ్ స్టోన్ అకాడమీ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గోల్డ్‌స్టోన్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి వి విద్యానాథ్ డిమాండ్ చేశారు. ములుగు మండల కేంద్రంలోని గోల్డ్ స్టోన్ స్కూలును గురువారం ఆయన సందర్శించి అవాస్తవాలను పరిశీలించారు. ఇదే విధంగా కొనసాగితే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఎన్నికల ప్రక్రియపై కలెక్టర్ సమీక్ష



నవ తెలంగాణ -గజ్వేల్

ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓటర్ ధ్రువీకరణ వివరాల గురించి ఐఓసి కార్యాలయంలోని ఆర్డీఓ చాంబర్‌లో గజ్వేల్ నియోజకవర్గంలోని తహసీల్దార్లతో గురువారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సమీక్ష నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లలో పోలింగ్ స్టేషన్లవారీగా సమాచారం ప్రతి అధికారి సేకరించాలన్నారు. ఈఆర్ఓ, ఎఈఆర్ఓ, బిఎల్ఓస్ సమన్వయంతో మళ్లీ సమావేశంలోపు అన్ని వివరాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆర్డిఓ విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నార్సింగి : నార్సింగి మండల కేంద్రానికి చెందిన మన్నే విజయ కుమారుడు మన్నే శివకుమార్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందాడు. కాంగ్రెస్ పార్టీ నార్సింగి మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ శంకరం పెట్ మండల అధ్యక్షుడు పోతురాజు రమణల ఆదేశానుసారం మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయ కులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేద ప్రజల శ్రేయస్సు కొరకు శ్రమిస్తుందని, పేదల మేలు కోరే ఏకైక పార్టీ అని అన్నారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా ఆదకుం టామని హామీ నిచ్చారు. ఈ కార్య క్రమంలో మెదక్ జిల్లా డీసీసీ నాయకులు ఈరప్ప యాదగిరి యాదవ్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి అజయ్ గౌడ్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి, మండల ఫిషర్మన్ అధ్యక్షుడు సుధాకర్, పార్టీ సీనయర్ నాయకులు స్వామి, దళపతి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మైనార్టీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- చేగుంట : మండల బిఆర్ఎస్ మండల ముస్లిం మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ అలీ జన్మదిన వేడుకలు గురువారం మండల పిఎసిఎస్ డైరెక్టర్ అయితే రఘురాములు వడియారం వెంచర్ పక్కన ఉన్న ఆఫీస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సీనియర్ పాత్రికేయులు చలపతి, దుర్గని మురళి, ఎల్లంలు సన్మానం చేశారు..